11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 80 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | బుధవారం 26 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :80 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | WED 26 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# మంత్రుల కమిటీ సిఫార్సుకు సీఎం చంద్రబాబు ఆమోదం...

## రాష్ట్రంలో ఇక 29 జిల్లాలు

- ఏపీలో మరో మూడు కొత్త జిల్లాల ఏర్పాటుకు ఆమోదం
- పోలవరం, మార్కాపురం, మదనపల్లె కేంద్రాలుగా నూతన జిల్లాలు
- రాష్ట్రంలో 29కి పెరగనున్న మొత్తం జిల్లాల సంఖ్య
- కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలం ఏర్పాటుకు నిర్ణయం
- మంత్రుల కమిటీ సిఫార్సులకు ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యం కోసం మరిన్ని కొత్త జిల్లాలను ఏర్పాటు చేసే ప్రక్రియకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాలు, ఐదు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం తన ఆమోదం తెలిపారు. జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రుల కమిటీ సమర్పించిన సిఫార్సులపై సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ఆయన, ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి పెరగనుంది. మార్కాపురం, మదనపల్లెతో పాటు గిరిజన ప్రాంతమైన రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రతిపాదనలను త్వరలో కేబినెట్ సమావేశంలో చర్చించి, ఆమోదం పొందాక అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

**కొత్త జిల్లాల స్వరూపం ఇలా...**

పోలవరం జిల్లా: అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో ఈ జిల్లా ఏర్పాటవుతోంది. రంపచోడవరం డివిజన్‌లోని రంపచోడవరం, దేవీపట్నం, వైరామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఇందులో ఉంటాయి. చింతూరు డివిజన్‌లోని యెటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాలను చేర్చారు. సుమారు 3.49 లక్షల జనాభాతో రంపచోడవరం కేంద్రంగా ఈ గిరిజన జిల్లా రూపుదిద్దుకోనుంది.

మార్కాపురం జిల్లా: ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాలతో మార్కాపురం జిల్లా ఏర్పాటు కానుంది. మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లలోని 22 మండలాలను ఇందులో చేర్చారు. మార్కాపురం డివిజన్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు ఉంటాయి. కనిగిరి డివిజన్‌లోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు ఈ జిల్లాలో భాగం కానున్నాయి. మొత్తం 11.42 లక్షల జనాభాతో ఈ జిల్లాను ఏర్పాటు చేస్తున్నారు.

మదనపల్లె జిల్లా: అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలతో మదనపల్లె జిల్లా ఏర్పాటు కానుంది. కొత్తగా ఏర్పాటు

వివరాలు 2లో..

## నన్ను సవాల్ చేయాలని చూడొద్దు

### బీజేపీకి మమతా బెనర్జీ హెచ్చరిక



- ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మమతా బెనర్జీ
- తనతో రాజకీయంగా పోరాడే శక్తి బీజేపీకి లేదని వ్యాఖ్య
- బెంగాల్‌లో తనను ఓడించడం ఆ పార్టీకి సాధ్యం కాదన్న మమతా బెనర్జీ

వివరాలు 2లో..

## ఢిల్లీలో వాయు కాలుష్యం.. రంగంలోకి దిగిన ప్రధానమంత్రి కార్యాలయం




- ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం
- కాలుష్యానికి కారణమయ్యే వాహనాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశం
- విద్యుత్ వాహనాలను విస్తృతపరిచే చర్యలు ముమ్మరం చేయాలని సూచన

వివరాలు 2లో..



## మంత్రి నారా లోకేశ్ 75వ రోజు ప్రజాదర్బార్... వెల్లువెత్తిన వినతులు

- నారా లోకేశ్ ప్రజాదర్బార్ కు విశేష స్పందన
- రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు
- ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా విని, స్వయంగా అర్జీలు స్వీకరించిన లోకేశ్
- వివిధ సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే సిబ్బందికి ఆదేశాలు జారీ
- బాధితులకు అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చిన మంత్రి

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేసే లక్ష్యంతో ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగు తోంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళ వారం ఆయన 75వ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నారు. మంత్రి లోకేశ్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను ఓపికగా విన్నారు. వారి నుంచి స్వయంగా వినతిపత్రాలు స్వీకరించి, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కొన్ని క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే తన సిబ్బందికి, సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు.

**లోకేశ్ దృష్టికి వచ్చిన పలు సమస్యలు**

ప్రజాదర్బార్‌కు వచ్చిన వారిలో పలువురు తమ

వివరాలు 2లో..

## "ఆంధ్రా నిర్మాతలు..." అంటూ తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



- వెయ్యి కోట్లతో సినిమాలు చేసి మూడువేల కోట్లు సంపాదించాలనుకుం టున్నారని విమర్శ
- నిర్మాతల్లో 99 శాతం మంది ఆంధ్రా నుంచే ఉన్నారన్న అనిరుధ్ రెడ్డి
- ప్రజలను దోచుకునేదంతా ఆంధ్రా నిర్మాతలేనని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**వేయి కోట్ల రూపాయలు పెట్టుబడితో సినిమాలు నిర్మించి మూడు వేల కోట్లు సంపాదించాలని కొందరు ఆశిస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. సినిమా నిర్మాతలల్లో 99 శాతం మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారేనని,

వివరాలు 2లో..

## కొనసాగుతున్న మావోయిస్టు లొంగుబాట్లు... తాజాగా 28 మంది సరెండర్



- ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బ
- లొంగిపోయిన వారిలో 19 మంది మహిళలు
- వీరిపై రూ. 89 లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడి
- 'పున మర్గం' కార్యక్రమం సత్ఫలితాలనిస్తున్నాయన్న అధికారులు
- ఆయుధాలతో సహా పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోలు

వివరాలు 2లో..

## రాష్ట్రంలో 'ఏపీ-లింక్' ఏర్పాటు... లాజిస్టిక్స్ రంగంపై సీఎం చంద్రబాబు ఫోకస్



- ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీ-లింక్) ఏర్పాటుకు సీఎం ఆమోదం
- పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రోడ్లు సహా ఐదు కీలక రంగాల అనుసంధానం
- లాజిస్టిక్స్ రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం
- ప్రాజెక్టుల అమలుకు నోడల్ ఏజెన్సీగా పనిచేయనున్న కొత్త కార్పొరేషన్

వివరాలు 2లో..

## ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ దాడులు.. పది మంది మృతి

- మళ్లీ భగ్గుమన్న ఆఫ్ఘన్-పాక్ సరిహద్దు
- మృతుల్లో 9 మంది చిన్నారులు
- ఇరు దేశాల మధ్య మరోసారి పెరిగిన ఉద్రిక్తతలు



వివరాలు 2లో..

## సిట్ విచారణకు హాజరైన భూమన కరుణాకర్ రెడ్డి..


### మీడియాతో ఆసక్తికర వ్యాఖ్యలు



- పరకామణి చోరీ కేసులో సిట్ విచారణకు హాజరైన భూమన
- తనపై దుష్టచతుష్టయం కుట్ర పన్నుతోందని మండిపాటు
- లోకేశ్, బీఆర్ నాయుడు ఒత్తిడి వల్లే విచారణకు పిలిచారని ఆరోపణ

వివరాలు 2లో..

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు.. ఈ నెల 30న అఖిలపక్ష భేటీ



- పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు సర్వం సిద్ధం
- సభ సజావుగా సాగేందుకు కేంద్రం కసరత్తు
- ఓటర్ల జాబితా సవరణ అంశంపై కేంద్రాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాలు

వివరాలు 2లో..

## ముంచుకొస్తున్న మరో తుపాను... రైతులను అప్రమత్తం చేసిన అచ్చెన్నాయుడు



- దక్షిణ అండమాన్ సముద్రంలో తీవ్ర అల్పపీడనం
- 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం
- పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రైతులకు అచ్చెన్న సూచన

వివరాలు 2లో..

# మంత్రుల కమిటీ సిఫార్సుకు సీఎం చంద్రబాబు ఆమోదం...

- మొదటి పేజీ తరువాయి

చేయనున్న పీలేరు, పాత మదనపల్లె రెవెన్యూ డివిజన్లలోని 19 మండలాలను ఈ జిల్లాలో చేర్చారు. మదనపల్లె డివిజన్‌లో మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం, తంబళ్లపల్లె, ములకలచెరువు, పెదమండ్యం, కురబలకోట, పీటీఎం, బి.కొత్తకోట, చౌడేపల్లె, పుంగనూరు మండలాలు ఉంటాయి. పీలేరు డివిజన్‌లో సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారిపల్లె, కలికిరి, వాల్మీకిపురం మండలాలు ఉంటాయి. ఈ జిల్లా జనాభా సుమారు 11.05 లక్షలుగా ఉండనుంది.

**కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు**

మూడు కొత్త జిల్లాలతో పాటు, రాష్ట్రంలో పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఐదు కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు కూడా సీఎం ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పడనున్న మదనపల్లె జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర కేంద్రాలుగా కొత్త రెవెన్యూ డివిజన్లు రానున్నాయి. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి, పెద్దహరివనంను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ మండలం పేరును "వాసవీ పెనుగొండ మండలం"గా మార్చనున్నారు.

**ఇతర ముఖ్యమైన మార్పులు**

మంత్రుల కమిటీ సిఫార్సుల మేరకు అనేక మండలాలను, నియోజకవర్గాలను వేర్వేరు డివిజన్లు, జిల్లాల్లోకి మార్చారు. బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలపనున్నారు. అదేవిధంగా కందుకూరు నియోజకవర్గాన్ని కూడా ప్రకాశం జిల్లాలో విలీనం చేయనున్నారు.

నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి, రాపూర్, సైదాపురం మండలాలను తిరుపతి జిల్లా గూడూరు డివిజన్‌లో చేర్చనున్నారు. సామర్లకోట మండలాన్ని కాకినాడ నుంచి పెద్దాపురం డివిజన్‌లోకి మార్చనున్నారు.

ఈ పునర్విభజన ప్రక్రియలో భాగంగా 17 జిల్లాల భౌగోళిక స్వరూపంలో మార్పులు చోటుచేసుకోగా, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో ఎలాంటి మార్పులూ లేవు.

## ఎడిటర్ వ్యూ

### అంత సులువు కాదు.. సాయిరెడ్డీ..
# ఎంత మంది.. ఇలా?

రాజకీయ పార్టీ పెట్టడం సులువే. కానీ దానిని నడపటమే కష్టం. రాజీనామా చేసినంత సులువు కాదు.. పార్టీని నడపటం. అలాగే ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ వాక్యూమ్ లేదు. అలాంటి చోట మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీ పెట్టి ఏం చేయాలని భావిస్తున్నారన్నది అర్థం కాకుండా ఉంది. గతంలోనూ విజయసాయిరెడ్డి మీడియా ఛానల్ ను పెడతానని ప్రకటించారు. తాజాగా రాజకీయ పార్టీని పెడతానని చెప్పారు. అయితే రాజకీయ పార్టీ నడపాలంటే కేవలం పేరు రిజిస్ట్రేషన్ చేస్తేనే సరిపోదు. దానికి కావాల్సిన అంగ, అర్థ బలాలుండాలి. కొత్త పార్టీ పెట్టి గతంలో అనేక మంది చేతులు కాల్చుకున్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా కొందరు గుర్తు చేస్తున్నారు. ఏపీలో మరొక కొత్త పార్టీ అవసరమా? అన్న చర్చ కూడా విజయసాయిరెడ్డి వ్యాఖ్యల తర్వాత నడుస్తుంది.

వైసీపీకి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి తన రాజ్యసభ సభ్యత్వానికి కూడా వదులుకున్నారు. ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు. విజయసాయిరెడ్డి మాత్రం ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీలో చేరే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. అవసరం వస్తే పార్టీ ఏర్పాటు చేయడానికీ వెనకాడనని చెప్పారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పరాజయం తర్వాత పార్టీకి రాజీనామా చేయడానికి కారణాలు ఈ సందర్భంగా వెల్లడించారు. పలు వర్గాల నుంచి తీవ్రమైన ఒత్తిడి వచ్చినా దానికి లొంగలేదని చెప్పారు. జగన్ చుట్టూ ఉన్న కొంత మంది తప్పుదారి పట్టించడంతో పరిస్థితి మారిపోయిందని వ్యాఖ్యానించారు. కట్టుబాటు లేని వారి మాటలు నమ్మొద్దని జగన్‌కు సూచించినట్లు చెప్పారు.

**పవన్ తో సత్సంబంధాలు...**

విజయసాయిరెడ్డి తాను రాజీనామా చేసిన తర్వాత రైతుగా మారాలనుకున్నానని, తాను వృత్తిరీత్యా చార్టెడ్ అకౌంటెంట్‌నని గుర్తుచేశారు. ఏ పార్టీ నుంచి ఆహ్వానం రాలేదని, తాను వెళ్లే ఉద్దేశ్యమూ లేదని తెలిపారు. అయితే పరిస్థితులు బలవంతం చేస్తే పార్టీ ఏర్పాటు చేయడానికి కూడా సిద్ధమేనని చెప్పారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో రెండు దశాబ్దాల స్నేహం ఉందని, ఆయనపై ఎప్పుడూ విమర్శలు చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయనని విజయసాయిరెడ్డి అన్నారు. అయితే విజయసాయిరెడ్డి తాను పార్టీ పెట్టినా రాజకీయంగా ఏ మేరకు నిలదొక్కుకుంటారు? లేక పవన్ తో సత్సంబంధాలున్న కారణంతో జనసేనలో చేరతారా? అన్నది త్వరలోనే తేలనుంది. పార్టీ పెడితే చేతులు కాల్చుకున్నట్లేనన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## "ఆంధ్రా నిర్మాతలు..."
### అంటూ తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

- మొదటి పేజీ తరువాయి

అలాంటి వారు తెలంగాణలో ఉండి అధిక సంపాదన కోసం ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ వాసులు ఇలాంటి పనులు చేయరని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలను దోచుకునే వారంతా ఆంధ్రప్రదేశ్ నిర్మాతలేనని సంచలన వ్యాఖ్యలు చేశారు.

ప్రజలు తన వద్దకు వచ్చి చెబుతున్న విషయాలనే తాను చెబుతున్నానని అనిరుధ్ రెడ్డి అన్నారు. సినిమా అనేది ఒక వ్యాపారమని ఆయన పేర్కొన్నారు. టిక్కెట్ ధరలు పెంచితే సినీ కార్మికులకు కూడా 20 శాతం వాటా ఇవ్వాలని ముఖ్యమంత్రి చెప్పిన విషయాన్ని తాను సమర్థిస్తున్నానని ఆయన అన్నారు. ఒక కమిషనర్ తన పక్కన సినిమా వాళ్లను పెట్టుకుని మీడియా సమావేశం నిర్వహించడం ప్రతికూల ప్రచారానికి దారి తీసిందని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమాలు నష్టాలు మిగిల్చి రోడ్డున పడ్డ నిర్మాతలు కూడా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. అధికారులు ఏ పని చేసినా, దానిని ప్రభుత్వానికే ఆపాదిస్తారని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. అధికారులు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. ఐ-బొమ్మ రవి వ్యవహారాన్ని న్యాయస్థానాలు చూసుకుంటాయని అనిరుధ్ రెడ్డి తెలిపారు. దొంగతనం చేయడాన్ని ఎవరూ సమర్థించరని, అది తప్పేనని, కానీ ఎవరి వద్ద దొంగతనం చేశారనేది కూడా ఆలోచించాలని ఆయన ఆసక్తికర వ్యాఖ్య చేశారు. రాబిన్ హుడ్ పెద్ద వారి వద్ద దోచుకుని పేదలకు పంచి పెట్టాడని ఆయన గుర్తుచేశారు. ఐ-బొమ్మ రవిని ప్రజలు రాబిన్ హుడ్ అంటున్నారని, తాను కూడా అదే అంటున్నానని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రంలో 'ఏపీ-లింక్' ఏర్పాటు...
### లాజిస్టిక్స్ రంగంపై సీఎం చంద్రబాబు ఫోకస్

ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. "ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్" (%ఝా-హా×అజ%-ఏపీ లింక్) ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మంగళవారం నాడు సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు ఆయన ఆమోదం తెలిపారు. ఈ కార్పొరేషన్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక హోల్డింగ్ కంపెనీ తరహాలో పనిచేయనుంది.

రాష్ట్రంలోని పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రోడ్లు, అంతర్గత జలరవాణా, గిడ్డంగులు అనే ఐదు కీలక రంగాలను ఏపీ-లింక్ అనుసంధానిస్తుంది. తద్వారా లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించడంతో పాటు, ఈ రంగంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం దీని ప్రధాన బాధ్యత. రాష్ట్రంలోని లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు, సమన్వయం, పర్యవేక్షణకు ఏపీ-లింక్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కార్పొరేషన్‌కు ఒక మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), అనుబంధ శాఖల ఉన్నతాధికారులు, ఒక సలహా కమిటీ ఉంటాయని ఐ అండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రాజెక్టుల అమలు కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక సెల్స్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఏపీ-లింక్ ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అన్ని రంగాలకు అవసరమైన లాజిస్టిక్స్ సేవలను సమన్వయంతో అందించాలని ఆయన సూచించారు.

### కొనసాగుతున్న మావోయిస్టు లొంగుబాట్లు...
# తాజాగా 28 మంది సరెండర్

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ రేంజ్‌లో మావోయిస్టు ఉద్యమానికి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వం నిర్వహిస్తున్న 'పున మర్గం'(పునరావాసం నుంచి పునరుజ్జీవనం) కార్యక్రమంలో భాగంగా, మంగళవారం నారాయణ్‌పూర్ జిల్లాలో 28 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 19 మంది మహిళలు ఉండగా, అందరిపైనా కలిపి మొత్తం రూ. 89 లక్షల రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. హింసను వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు వీరు ఈ నిర్ణయం తీసుకున్నారు.కేంద్రం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం, బస్తర్ పోలీసులు, స్థానిక యంత్రాంగం, భద్రతా దళాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. ఈ ప్రాంతంలో శాంతి స్థాపన, అభివృద్ధి లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. లొంగిపోయిన వారిలో మాడ్ డివిజన్ డీవీసీఎం, పీఎల్‌జీఏ కంపెనీ నెం. 06 మిలిటరీ సభ్యుడు, ఏరియా కమిటీ సభ్యుడు, టెక్నికల్ టీమ్ సభ్యుడు, మిలిటరీ ప్లాటూన్ సభ్యులు, సప్లై టీమ్ సభ్యులు వంటి పలు స్థాయిలకు చెందిన వారు ఉన్నారు.లొంగిపోయిన వారిలో ముగ్గురు ఒక ఎస్ఎల్ఆర్, ఒక ఇన్సాస్, ఒక .303 రైఫిల్‌తో సహా ఆయుధాలను భద్రతా దళాలకు అప్పగించారు. ఈ పరిణామంతో 2025లో ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 287 మంది మావోయిస్టు క్యాడర్లు లొంగిపోయారని నారాయణ్‌పూర్ ఎస్పీ రాబిన్సన్ గుడియా తెలిపారు.

గత 50 రోజుల్లోనే బస్తర్ వ్యాప్తంగా 512 మంది మావోయిస్టు క్యాడర్లు హింసను వీడి జనజీవన స్రవంతిలో చేరారని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పత్తిలింగం పేర్కొన్నారు. మావోయిస్టు అగ్ర నాయకులు దేవ్‌జీ, రామ్‌దర్‌లకు కూడా లొంగిపోవడం తప్ప మరో మార్గం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిష్ఠా మామ్‌గయ్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్ కమాండర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నన్ను సవాల్ చేయాలని చూడొద్దు

పశ్చిమ బెంగాల్‌లో తనను సవాల్ చేసే ప్రయత్నం చేయవద్దని బీజేపీకి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హెచ్చరిక జారీ చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనతో రాజకీయంగా పోరాడే శక్తి బీజేపీకి లేదని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో తనను ఓడించడం ఆ పార్టీకి సాధ్యం కాదని తేల్చిచెప్పారు.

బెంగాల్‌లో తనకు సవాల్ విసిరేందుకు ప్రయత్నిస్తే దేశవ్యాప్తంగా బీజేపీ పునాదులను కదిలిస్తానని హెచ్చరించారు. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, అది బీజేపీ కమిషన్‌గా మారిందని ఆరోపించారు. బీహార్‌లో బీజేపీ వ్యూహాలను అక్కడి ప్రతిపక్షాలు అంచనా వేయలేకపోయాయని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ కారణంగానే బీహార్ ఎన్నికల ఫలితాలు ఎన్డీయే కూటమికి అనుకూలంగా వచ్చాయని అభిప్రాయపడ్డారు.

అక్రమంగా దేశంలో ఉంటున్న బంగ్లాదేశీయులను తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్యమైతే, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ ప్రక్రియను ఎందుకు చేపడుతున్నారని ప్రశ్నించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో కూడా చొరబాటుదారులు ఉన్నట్లు వారు అంగీకరిస్తున్నారా అని నిలదీశారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ అనంతరం ముసాయిదా ఓటరు జాబితా వెలువడ్డాక ఈసీ, బీజేపీ సృష్టించిన గందరగోళాన్ని ప్రజలే గుర్తిస్తారని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను రెండు మూడు సంవత్సరాలు నిర్వహిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆమె స్పష్టం చేశారు.

# సిట్ విచారణకు హాజరైన భూమన కరుణాకర్ రెడ్డి..

టీటీడీ పరకామణి చోరీ కేసుకు సంబంధించి వైసీపీ సీనియర్ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. తిరుపతిలోని సిట్ కార్యాలయానికి వెళ్లే ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తనను ఈ కేసులో ఇరికించేందుకు కుట్ర జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ, "ఈ కేసుకు, నాకు... భూమికి, నక్షత్ర మండలానికి ఉన్నంత వ్యత్యాసం ఉంది. దుష్టచతుష్టయం నన్ను ఈ కేసులో ఇరికించాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది" అని వ్యాఖ్యానించారు. టీడీపీ నేతలు నారా లోకేశ్, వర్ల రామయ్య, పట్టాభి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తనను విచారించాలని అధికారులపై తీవ్ర ఒత్తిడి చేశారని ఆయన ఆరోపించారు. "ఆ ఒత్తిడి భరించలేకనే అధికారులు నన్ను విచారణకు పిలిచారు. అయినను పోయి రావలె హస్తినకు" అని అన్నారు. కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తోందంటూ మీడియాపై కూడా భూమన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "కూటమి ప్రభుత్వాన్ని మోసే పిచ్చి శునకాలు అక్షరాల విరోచనాలతో తమ పత్రికలను నింపేశాయి" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అనంతరం ఆయన సిట్ అధికారుల విచారణకు వెళ్లారు. ప్రస్తుతం ఈ కేసులో భూమన వాంగ్మూలాన్ని అధికారులు నమోదు చేస్తున్నారు.

# మంత్రి నారా లోకేశ్ 75వ రోజు ప్రజాదర్బార్... వెల్లువెత్తిన వినతులు

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తిగత, సామూహిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. లి గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో తనపై అక్రమ కేసులు బనాయించి, కుటుంబాన్ని తీవ్ర క్షోభకు గురిచేశారని శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లకు చెందిన జరుగుళ్ల గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుని, ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. పీజీ పూర్తి చేసినా ఉద్యోగం లేక ఇబ్బంది పడుతున్నానని, ఉపాధి అవకాశం కల్పించాలని కర్నూలు జిల్లా గోవిందపల్లెకు చెందిన పగిడి వెంకటలక్ష్మి మంత్రిని అభ్యర్థించారు.

గుంటూరు జిల్లా కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 70 మంది సభ్యులు పొదుపు చేసిన రూ.7.55 కోట్ల నగదును సీఈవో దుర్వినియోగం చేశారని, దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని సంఘ సభ్యులు విన్నవించారు. మంగళగిరి నియోజకవర్గం పెద్దవడ్లపూడిలో తమ 0.39 ఎకరాల వ్యవసాయ భూమిని వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కుర్రా వెంకట్రావు కోరారు.

రాష్ట్రంలో రిటైర్డ్ పార్ట్‌టైమ్ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.4 వేల పెన్షన్‌ను రూ.10 వేలకు పెంచాలని ఏపీ రిటైర్డ్ పార్ట్‌టైమ్ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుమారుడి వైద్య చికిత్సకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సాయం అందించాలని విజయనగరం జిల్లాకు చెందిన వి.నాగభూషణం కోరారు. దివ్యాంగురాలైన తనకు జీవనోపాధి కోసం ట్రై-స్కూటీ అందజేయాలని పల్నాడు జిల్లా దాచేపల్లికి చెందిన షేక్ సుభాన్ బీ విన్నవించారు. పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న తనకు రూ.15 వేల పెన్షన్ అందించి ఆదుకోవాలని అనంతపురం జిల్లా గుత్తికి చెందిన వై. మహాలక్ష్మి అభ్యర్థించారు. ఈ విజ్ఞప్తులన్నింటినీ సావధానంగా పరిశీలించిన మంత్రి లోకేశ్, వాటిపై సానుకూలంగా స్పందించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని, ప్రభుత్వపరంగా అన్ని విధాలా అండగా నిలుస్తామని వారికి హామీ ఇచ్చారు.

### ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ దాడులు..
# పది మంది మృతి

ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తార స్థాయికి చేరాయి. నిన్న అర్ధరాత్రి ఆఫ్ఘన్‌లోని ఖోస్ట్ ప్రావిన్స్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ డ్రోన్ దాడుల్లో నివాస గృహాలు ధ్వంసం కాగా, 9 మంది చిన్నారులు సహా మొత్తం 10 మంది మరణించినట్లు తాలిబన్ ప్రభుత్వం ధ్రువీకరించింది. పలు ఇతర ప్రావిన్స్‌లపైనా ఈ దాడుల ప్రభావం ఉందని పేర్కొంది. ఆఫ్ఘనిస్థాన్ వాణిజ్య మంత్రి అల్హాజ్ నూరుద్దీన్ అజీజ్ ప్రస్తుతం భారత పర్యటనలో ఉండగా ఈ దాడులు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్థాన్‌లోని పెషావర్‌లో నిన్న జరిగిన ఆత్మాహుతి దాడికి ప్రతీకారంగానే ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం ఇస్తోందని పాక్ ప్రభుత్వం చాలా కాలంగా ఆరోపిస్తోంది.

గతంలోనూ ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అమీర్‌ఖాన్ ముత్తాఖీ భారత్‌లో పర్యటిస్తున్న సమయంలో పాకిస్థాన్ ఇలాంటి దాడులకే పాల్పడింది. అప్పుడు టీటీపీ చీఫ్ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు పాక్ ప్రకటించింది. కీలకమైన సందర్భాల్లో పాక్ ఇలా దడులకు దిగడం ఇరు దేశాల మధ్య వైరాన్ని మరింత పెంచుతోంది. ఇటీవల ఖతార్, తుర్కియేల మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయితే, తాజా దాడులతో ఆ ఒప్పందం నీరుగారిపోయింది. ఈ ఘటనతో సరిహద్దుల్లో మళ్లీ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ఢిల్లీలో వాయు కాలుష్యం.. రంగంలోకి దిగిన ప్రధానమంత్రి కార్యాలయం

దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకోవడంపై ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో వాయు నాణ్యత ప్రమాదకరంగా పడిపోతున్న నేపథ్యంలో పీఎంవో రంగంలోకి దిగింది. కాలుష్యానికి కారకమయ్యే వాహనాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. కాలుష్య నివారణలో భాగంగా విద్యుత్ వాహనాల వినియోగాన్ని విస్తృతం చేసేందుకు చర్యలు ముమ్మరం చేయాలని సూచించింది.

ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఢిల్లీలోని వాయు నాణ్యతపై చర్చించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో వాహనాల కాలుష్యం ప్రధానాంశంగా ప్రస్తావనకు వచ్చింది. దేశ రాజధానిలో ఇంకా 37 శాతం మేర పాత వాహనాలు వినియోగంలో ఉన్నట్లు సమావేశంలో చర్చించినట్లు సమాచారం. వాటి స్థానంలో ఈవీ వాహనాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఈవీ వాహనాలకు రాయితీలు ఇవ్వడంతో పాటు ఛార్జింగ్ స్టేషన్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించినట్లు తెలుస్తోంది. కాలుష్య కారక పెట్రోల్, డీజిల్ వాహనాలు వినియోగాన్ని తగ్గించాలని అన్నారు.

### డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు..
# ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా చూసేందుకు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నవంబర్ 30వ తేదీన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో ప్రభుత్వం చర్చకు తీసుకురావాలనుకుంటున్న బిల్లులు, ఇతర ముఖ్యమైన అంశాలపై విపక్షాలకు వివరించి, వారి సహకారం కోరనుంది. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సిట్టింగ్‌లు ఉంటాయి. అయితే, ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని సభలో బలంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సభలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం వంటి అంశాలపై చర్చించేందుకు విపక్షాలు కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యే అవకాశం ఉంది. మొత్తం మీద, ఈ సమావేశాలు అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధానికి వేదికగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

# ముంచుకొస్తున్న మరో తుపాను... రైతులను అప్రమత్తం చేసిన అచ్చెన్నాయుడు

రాష్ట్రానికి తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం, వాయుగుండంగా మారి రానున్న 48 గంటల్లో తుపానుగా బలపడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. పంట నష్టం జరగకుండా రైతులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ముఖ్యంగా వరి కోతలు పూర్తిచేసిన రైతులు, తమ ధాన్యాన్ని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు ప్రభుత్వం తరఫున రైతులకు ఉచితంగా టార్పలిన్ పట్టాలు పంపిణీ చేస్తున్నామని అచ్చెన్నాయుడు వెల్లడించారు.

రైతులు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించి వాటిని పొందవచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. సముద్రం అలజడిగా ఉన్నందున మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే వేటకు వెళ్లిన వారు వెంటనే తీరానికి తిరిగి రావాలని ఆదేశించారు. ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

# మెగా జాబ్ మేళా - 12 కంపెనీల్లో ఉద్యోగావకాశాలు

- యువతకు సువర్ణావకాశం
- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 25:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నిరుద్యోగ యువతకు శుభవార్త. ఈ నెల 28వ తేదీ శుక్రవారం పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, నైపుణ్య జిల్లా అధికారి డా. పి. రోహిణి ఆవిష్కరించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులకు ఇది ఒక సువర్ణావకాశం అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో మొత్తం 12 కంపెనీలు పాల్గొంటున్నాయి. 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారెవరైనా ఈ మేళాలో పాల్గొనడానికి అర్హులు. అర్హులైన అభ్యర్థులకు కంపెనీలు అక్కడికక్కడే ఆఫర్ లెటర్లను జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. చదువుకున్న యువతి యువకులు ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని డా. పి. రోహిణి సూచించారు. ?మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు 6302636174 లేదా 7569923256 నెంబర్లను సంప్రదించవచ్చు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# అల్లూరి సీతారామరాజు జిల్లాలో 2002 మరియు 2025 ఓటర్లు మ్యాపింగ్‌పై కలెక్టర్ సమీక్ష



- గడవులోగా పూర్తి చేయకుంటే కఠిన చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 25:** ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈ సి ఐ)ఆదేశాల మేరకు, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్/జిల్లా అధికారి ఈరోజు జిల్లాలోని మూడు నియోజకవర్గాలు - అరకు, పాడేరు, రంపచోడవరం- నియోజకవర్గాల ఓటర్ల మ్యాపింగ్‌పై ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. 2002 నాటి ఓటర్ల మ్యాపింగ్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 లక్ష్యంగా, 2002 సంవత్సరంలో 35 ఏళ్లు పైబడిన ఎలక్టార్స్ 2025లో కూడా ఉన్నట్లయితే, వారందరి మ్యాపింగ్‌ను వెంటనే పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు అన్ని నియోజకవర్గాల ఈ ర్ ఓ లు, తహశీల్దార్లు, సూపర్ వైజర్లు మరియు బూత్ లెవెల్ ఆఫీసర్స్ యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పాడేరు నియోజకవర్గంలోని జీ. మాడుగుల, కొయ్యూరు మండలాలతో పాటు, రంపచోడవరం నియోజకవర్గంలోని వై.రామవరం ప్రాంతంలో ఎలక్టార్స్ మ్యాపింగ్ ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నట్టు కలెక్టర్ గుర్తించారు. తక్కువ నమోదు కారణంగా పాడేరు నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (జాయింట్ కలెక్టర్) ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నవంబర్ 27వ తేదీన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సి ఈ ఓ) వీడియో కాన్ఫరెన్స్ ఉన్నందున, ఈ రెండు రోజుల్లో ప్రొజనీ మ్యాపింగ్ మొత్తం పూర్తి చేయాలని కలెక్టర్ గట్టిగా హెచ్చరించారు. రెండు రోజుల్లో పురోగతి మెరుగుపరచకపోతే, సంబంధిత బి ఎల్ ఓ లకు షోకాజ్ నోటీస్ ఇవ్వడం తో పాటు, ఈ సి ఐ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రోగ్రెస్ లేని బిఎల్ఓలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. నవంబర్ 27న జరుగనున్న చీఫ్ ఎలక్టోరల్ అధికారి వారి వీడియో కాన్ఫరెన్స్ నాటికి పెండింగ్ మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 7వ తేదీన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ (ఐ ఏ ఎస్) అల్లూరి జిల్లాను సందర్శిస్తారని, ఆ సమయానికి 2002 నుండి 2025 వరకు ఎలక్టార్స్ మ్యాపింగ్ శతశాతం పూర్తి చేయాలని, లోపాలు ఉంటే తహశీల్దార్లపై/ఏ ఈ ర ఓ ఎస్ పై కూడా కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. బిఎల్ఓలుగా పనిచేస్తున్న వీఆర్వోలు , విలేజ్ సర్వేయర్లతో పాటు, వ్యవసాయ సహాయకులు, ఎనర్జీ అసిస్టెంట్లు, ఫిషరీస్ అసిస్టెంట్లు, వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు సహా ఇతర శాఖల సిబ్బంది కూడా తమ పనిని పూర్తిగా కేంద్రీకరించాలని ఆదేశించారు. దీనికి ఎంపీ డీ వో లు ,మరియు సంబంధిత ఉన్నతాధికారులు పూర్తి సహకారం అందించాలని కోరారు. మ్యాపింగ్‌తో పాటు, కొత్తగా నమోదైన ఓటర్ల దరఖాస్తులు, చనిపోయిన ఓటర్ల తొలగింపు, ఓటర్ కార్డుల్లో సవరణలు, మరియు మైగ్రేషన్/షిఫ్టింగ్ దరఖాస్తులను కూడా వెంటనే విచారణ చేసి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, పాడేరు ఆర్డిఓ ఎం వి ఎస్ లోకేశ్వర రావు, అన్ని మండలాల తహసీల్దార్లు, సూపర్వైజర్ లు, బిఎల్ఓలు తదితరులు హాజరయ్యారు.

# టీడీపీ మహిళ నాయకురాలు అనంతలక్ష్మిని సస్పెండ్ చేసి, అరెస్టు చేయాలి...




- సమాజవాద పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
- కోలా గురవయ్య యాదవ్

**విశాఖ పెన్ పవర్,నవంబర్ 25:**టీడీపీ జిల్లా మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మిని పార్టీ నుండి సస్పెండ్ చేసి, అరెస్టు చేయాలని సమాజవాద పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కోలా గురవయ్య యాదవ్ కోరారు. మంగళవారం బాబా గార్డెన్స్, ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసింది మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 2న గాజువాకలో అనంతలక్ష్మి, కొత్తూరు నరేంద్రను చెప్పుతో కొట్టిందని, దీనిపై గాజువాక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ఎఫ్ ఐ ఆర్ కట్టడం జరిగిందన్నారు. అయితే నేటి వరకు ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఈ నెల 21న అనంతలక్ష్మి మీద కోర్టు అరెస్టు వారెంట్ విడుదల చేసిన పోలీసులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆమెపై ఇప్పటి వరకు 12 ఎఫ్ ఐ ఆర్ లు ఉన్నాయని ఆయన చూపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, డిజిపి, సీపీలకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగమా లేక రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతున్నారా అని ప్రశ్నించారు. అసలు పోలీస్ శాఖ ఆమెని ఎందుకు అరెస్టు చేయడం లేదని మండిపడ్డారు. బాధితుడు కొత్తూరు నరేంద్ర మాట్లాడుతూ తమపై పోలీసులు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారని తెలిపారు. అనంతలక్ష్మి తనను చెవిపై కొట్టేటప్పుడు ఆ భాగం దెబ్బతిందని, తనపై దాడి చేసిన సంఘటనను సీసీ ఫుటేజీ ఆధారాలతో ఫిర్యాదు చేయడంతో కేసు కట్టారని, అరెస్టు చేయమని కోర్టు ఆర్డర్ ఇచ్చిన ఎందుకు అరెస్ట్ చేయడం లేదని అడిగారు. అధికార పార్టీ మహిళా అధ్యక్షురాలు అయితే పోలీసులు చర్యలు తీసుకోరా అని ప్రశ్నించారు. అనంతలక్ష్మి గాజువాక పోలీస్ స్టేషన్లో సెటిల్మెంట్లు చేస్తూ ఉంటారని ఆరోపించారు. ఆమె ప్రతిరోజు పోలీస్ స్టేషన్ కు వస్తూ ఉంటారని కోర్టు అరెస్ట్ వాలంటీ ఇచ్చిన ఎందుకు అరెస్ట్ చేయడం లేదో అర్థం కావడం లేదన్నారు. ఓకే కమ్యూనిటీ అని స్థానిక టిడిపి ఎమ్మెల్యే కూడా పట్టించుకోవడం లేదన్నారు.

# గ్రామాల్లో జోరుగా జనసేన శక్తి - ప్రజల్లో విశ్వాసం పెంచుతున్న జనసైనికుడు గబులంగి గణేష్





గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 25: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీలో జనసేన పార్టీకి గ్రామ స్థాయిలో బలాన్ని చేకూరుస్తూ, ప్రజల మధ్య నిత్యం ఉంటూ వారి సమస్యలను వినిపించి పరిష్కార మార్గాలు సూచిస్తున్న నాయకుడిగా గబులంగి గణేష్ పేరు విస్తృతంగా వినిపిస్తోంది. అభివృద్ధి గ్రామ పర్యటనలో భాగంగా గణేష్ ఇటీవల విస్తృతంగా పర్యటించి ప్రతి గ్రామంలో ప్రజలతో ప్రత్యక్షంగా కలుసుకుంటూ వారి జీవన పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్నారు.పర్యటనలో ప్రజలు వ్యక్తపరిచిన నిరుద్యోగం, మౌలిక సదుపాయాల లోపాలు, విద్యాఆరోగ్య సమస్యలు, పేదలకు గృహాల అభ్యర్థన వంటి అంశాలపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా జనసేన పార్టీ విధానాలను గ్రామస్థాయిలో ప్రజలకు చేరవేస్తూ, త్వరలోనే ఈ సమస్యలపై అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా అధిష్టానానికి,అధికారులకు ప్రభుత్వానికి తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని గణేష్ భరోసా ఇస్తున్నారు.ప్రజల మధ్య నిత్యం ఉంటూ, వారి మాట వినే నాయకుడిగా ప్రజాదరణ పొందుతున్న గబులంగి గణేష్‌కు గ్రామాల్లో మంచి మద్దతు ఏర్పడుతూ వస్తోంది. పార్టీ ఆలోచనలను ప్రతి ఇంటికి చేర్చే ప్రయత్నంలో ఆయన చూపుతున్న చురుకుదనం జనసేన శక్తిని పెంచే దిశగా దోహదపడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.జనసేన పార్టీకి అత్యున్నత స్థాయిలో విజయం సాధించేందుకు పట్టుదలతో పనిచేస్తానని, ప్రజల సేవలో ఎప్పుడూ ముందుండి పనిచేయడం తన ధ్యేయమని గణేష్ పేర్కొన్నారు. ప్రజానీకంతో ధృడమైన శ్రద్ధ, అంకితభావంతో పనిచేస్తున్న గబులంగి గణేష్‌పై గ్రామస్థాయిలో జనసేన క్యాడర్ ఆశాభావంతో ఎదురు చూస్తున్నారు.

# విశాఖ వేదికగా భారత్ దక్షిణాఫ్రికా వన్డే



జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ సమీక్ష

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 25 :**డిసెంబర్ 6న ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరగనున్న భారత్-దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ కోసం చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. ఎన్.హరేంద్ర ప్రసాద్ సమీక్షించారు. స్టేడియంలో జరిగిన ఈ ఉన్నతస్థాయి సమావేశంలో భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుద్ధ్యం, తాగునీటి సదు పాయాలు వంటి కీలక అంశాలపై అధికారులు విస్తృతంగా చర్చించారు.

నగర పోలీస్ కమిషనర్ డా. శంఖ బ్రత బాగ్చి మాట్లాడుతూ, ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ము ఖ్యంగా ప్రవేశ ద్వారాల వద్ద రద్దీ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పార్కింగ్ ప్రదేశాల్లో అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు కేంద్రీకృత పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టమ్‌ను అప్‌డేట్ చేసినట్లు తెలిపారు. క్రికెట్ జట్ల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ అధికారులను ఇప్పటికే నియమించినట్లు వివరించారు.

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ, మ్యాచ్‌ను 'జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్' విధానంతో నిర్వహించేందుకు ఏసీఏతో సమన్వయం చేస్తో న్నట్లు తెలిపారు. స్టేడియం పరిధిలో పారిశు ధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక సిబ్బందిని నియమించనున్నారు. తాగునీరు సరఫరా బాధ్యతను జీవీఎంసీ స్వీకరించినట్లు చెప్పారు.

ఈ సందర్భంగా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయి మ్యాచ్ నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మ్యాచ్ సందర్భంగా నగరానికి వచ్చే దేశ విదేశీ అభిమానులను దృష్టిలో ఉంచుకుని, జట్లు ప్రయాణించే మార్గాల్లో సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఏసీఏ కౌన్సిలర్ విష్ణు దొంతు, స్టేడియం చైర్మన్ ప్రశాంత్, డీసీపీ (లా %ఱ% ఆర్డర్) సిహెచ్. మణికంఠ, డీసీపీ డి. మేరీ ప్రశాంతి, ట్రాఫిక్, ఫైర్, ఎపిఇపిడిసిఎల్ అధికా రులతో పాటు ఏసీఏ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.400 కోట్ల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి



జీవీఎంసీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు డిమాండ్

**విశాఖ పెన్ పవర్ నవంబర్ 25**

గత 13 నెలలుగా జీవీఎంసీ కాంట్రాక్టర్లకు పెండింగ్ లో ఉన్న రూ.400 కోట్ల బిల్లులను తక్షణమే చెల్లించాలని జీవీఎంసీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వి.వి నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫీసులో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కోట్ల బిల్లుల విడుదల కోసం కాంట్రాక్టర్లు డిసెంబర్ 1 నుండి సమ్మె చేయడానికి నిర్ణయించామని తెలిపారు.

జీవీఎంసీలోని కాంట్రాక్టర్ల సమస్యలు తీరనందున వాటిపై ఉద్యమించనున్న మన్నారు. అలాగే గత ఏడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న గ్రాంట్ ఈఎండిపై పోరాటం ఉధృతం చేయనున్నామని తెలిపారు. గత ఆరు ఏళ్లుగా ఎస్డిఎఫ్ జిజిఎంపి పెండింగ్ బిల్లును చెల్లించాలన్నారు. పద్ధతి ప్రకారం కాంట్రాక్ట్ పేమెంట్లు జరిపించి, అడ్డదారిలో బిల్లులు ఇచ్చే విధానం పూర్తిగా నిలిపియాలని కోరారు. బడ్జెట్ ఉన్న పనులకు మాత్రమే జీవీఎంసీ టెండర్లు పిలవాలన్నారు. పైన పేర్కొన్న అంశాలపై జీవీఎంసీకి నోటీసు ఇచ్చి డిసెంబర్ 1 నుండి పనులను నిలిపివేస్తున్నట్టు వెల్లడించారు. సమావేశంలో జీవీఎంసీ కాంట్రాక్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం. సంజీవరెడ్డి, గౌరవ అధ్యక్షులు వీరారెడ్డి, అధ్యక్షులు సింహాచలం, కార్యదర్శి రమేష్, కోశాధికారి శ్రీనివాసరావు తోపాటు సభ్యులు పాల్గొన్నారు.


# హుకుంపేటలో రైతన్న మీకోసం...!

**హుకుంపేట పెన్ పవర్ నవంబర్ 25** అల్లురి సీతారామరాజు జిల్లా. అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో రైతన్న మీకోసం అనే కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు. పట్టిబోయిన శంకర్ నాయుడు మాట్లాడుతూ. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని. ఆయన అభిప్రాయపడ్డారు అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల అభ్యున్నతికు ఎంతగానో కృషి చేస్తున్నారని రైతుల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను మరియు సంక్షేమ పథకాలను ఆయన అమలు చేశారని ఈ సందర్భంగా ఆయన అన్నారు అలాగే ప్రతి రైతు ఏ విధంగా పంటలు పండించుకోవాలి ఏ విధమైన లాభదాయల్ని పొందుకోవాలి అనే పంచ సూత్రాలను ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో. గ్రామ కమిటీ అధ్యక్షులు దళాయి లక్ష్మి నారాయణ మరియు యూనిట్ ఇంచార్జి కొర్ర నాగబాబు మరియు గ్రామస్తులు సచివాలయం సింబ్బంది మరియు రైతులు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు




## ప్రధాన రోడ్ల మధ్యలోనే శ్రీ లక్ష్మీ గ్యాస్ విక్రయాలు పట్టించుకోని సంబంధిత అధికారులు






**అనంతగిరి నవంబర్ 25. పెన్ పవర్** నడిరోడ్డుపై ఇష్టారాజ్యంగా శ్రీ లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ వాహనం విక్రయాలు ప్రధాన రోడ్లలో పార్కింగ్ లేకుండానే గ్యాస్ విక్రియాలు జరుగుతున్నా మండల అధికారులు చూసి చూడలేనట్టు విడిచి పెడుతున్నారు. విజయనగరం జిల్లా ఎస్. కోట మండలం పరిధి శ్రీ లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ వారు గిరిజన ప్రాంతాలలో గ్యాస్ అధిక రేట్లకు విక్రయిస్తున్నట్లు పలు ఫిర్యాదులు సివిల్ సప్లై అధికారులకు దృష్టిలో కి వెళ్లిన విని వినలేనట్లు వారు విడిచిపెట్టడంతో ఎస్. కోట శ్రీలక్ష్మి గ్యాస్ వాహనం నిత్యం డుంబ్రి గూడ, అరకులోయ,అనంతగిరి%% మండలాల మారుమూల గ్రామాలలో తిరిగి అధిక రేట్లకు విక్రయిస్తున్నట్లు పలు గ్రామాల గిరిజనుల నుంచి ఫిర్యాదులు ఉన్నాయి. గతంలో పత్రికల్లో కథ నాలు వచ్చినా డుంబ్రి గూడ, అరకులోయ, అనంతగిరి రెవెన్యూ అధికారులు సివిల్ సప్లై అధికారులు మాకెందుకులే అన్నట్లు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు . శ్రీ లక్ష్మీ గ్యాస్ ద్వారా మారుమూల గిరిజనులు 200వందల రూపాయిలు నుంచి 300రూపాయులు వరకు నష్టపోతున్నారు. గిరిజనులు అధిక ధరలకు కొన్న రసీదు ఏమి కూడా ఇవ్వను పరిస్థితి ఏర్పడింది. మండల అధికారులు రెవెన్యూ సిబ్బంది శ్రీ లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోకపోవడంతో ప్రధాన రోడ్లలో రోడ్ల మధ్య వాహనం నిలబెట్టి గ్యాస్ విక్రయాలు నిర్వహిస్తున్నారు. పక్క జిల్లా నుంచి వచ్చి గ్యాస్ విక్రయాలు అధిక ధరలకు నిర్వహించి మనకు రావలసిన ఆదాయాన్ని గండి కొడుతూ ఉంటే, అల్లూరు జిల్లా రెవెన్యూ అధికారులు సివిల్ సప్లై అధికారులు పిల్లిపాలు తాగినట్లు వ్యవహరించడం సరికాదని, తక్షణమే ఎస్. కోట శ్రీ లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ వారు ఏజెన్సీ ప్రాంతం రాకుంట విక్రయాలు జరుపుకుంటా అరకు వేలి, డుంబ్రి గూడ, అనంతగిరి, భారత్ గ్యాస్ గోదాములలో నిలువ అధికంగా ఉంచితే గ్యాస్ విక్రయాలు బాగుంటాయని పలు గ్రామాల గిరిజనులు తెలుపుతున్నారు.

## వ్యవసాయ రిజిస్ట్రేషన్లపై అవగాహన - సర్పంచ్ కృష్ణ వంశీ ఆధ్వర్యంలో సూచనలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 25**: అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం, పెదవలస పంచాయతీలో సర్పంచ్ పి. కృష్ణవంశీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వ్యవసాయ శాఖాధికారులు అర్హులైన పట్టాదారు పాస్‌బుక్ కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన అర్హులైన రైతులకు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై అందే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సర్పంచ్ కృష్ణవంశీ విజ్ఞప్తి చేశారు.అలాగే రైతుభరోసా, పీఎం కిషన్ ప్రయోజనాలు అందని రైతులకు టెక్నికల్ సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నించాలని అధికారులను సర్పంచ్ కోరారు.హౌసింగ్ సర్వే జరుగనున్నందున అర్హులైన ప్రతి లబ్ధిదారుడు సర్వే పూర్తి చేసుకునేలా సహకరించాలని సూచించారు.తరువాత సర్పంచ్ రంపుల టెంట్ల వీధి, రంపుల ప్రాంతంలోని స్కూళ్లను పర్యవేక్షించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా అందించడంతో పాటు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన, సామర్థ్యాలు పెంచే విద్య అందించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చప్పగడ ఆనంద్, మండల వ్యవసాయ శాఖ అధికారి గిరిబాబు,జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షులు విరోజీ త్రిమూర్తులు,పిసా ఉపాధ్యక్షులు దొరబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ పవన్ కుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్ కోరాబు నాగ శంకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ లో సత్తా చాటిన విద్యార్థికి ప్రశంసలు, పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రతిభ.



**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 25:**ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ పాడేరు విద్యార్థి ప్రతిభ: ఫస్ట్, స్టేట్ లెవెల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్, ఛాంపియన్ షిప్ లో భాగంగా తేదీ:23.11.2025 నా ఆదివారము నాడు శ్రీకాకుళంలో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీలలో యు చరణ్, ఫస్ట్ బీఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థి సిల్వర్ మెడలు గెలుపొందడం జరిగింది. ఈ విద్యార్థి ప్రతిభ చాటినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరుముచిట్టబ్బాయి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్ రసూల్, ఆక్యువేసి కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## దబ్బకోట గ్రామంలో 'రైతన్న మీ కోసం' కార్యక్రమం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 25:**అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలం, దారకొండ పంచాయితీ పరిధిలోని దబ్బకోట గ్రామంలో 'రైతన్న మీ కోసం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు పాల్గొని రైతులకు పలు అవగాహన కార్యక్రమాలు అందించారు. కార్యక్రమంలో ముందుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం వ్యవసాయ అధికారి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను, రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వం చేపడుతున్న పథకాల్ని వివరించారు.ఈ కార్యక్రమంలో పోతురాజు గోవిందరాజు (మాజీ ఎంపీటీసీ), శోభ జగన్, పోతురాజు కృష్ణ, పోతురాజు జగన్నాథం (వార్డు సభ్యుడు) తో పాటు గ్రామంలోని అనేక మంది రైతులు పాల్గొన్నారు.రైతుల సమస్యలను తెలుసుకుని, తక్షణ పరిష్కారం కోసం అధికారులు స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన దినోత్సవం




న్యాయ విజ్ఞాన సదస్సు

**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 25:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు న్యాయమూర్తి %ఽ% మండల న్యాయ సేవాధికార సమస్త చైర్మన్ ఏ .రాములు వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన దినోత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా స్త్రీలపై జరిగే రకరకాల ఇన్సులను వివరిస్తూ, వాటికి నివారణ మార్గాలను ప్రభుత్వ చర్యలను, న్యాయమూర్తి గారు వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి .చిట్టి అబ్బాయి మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీల మీద జరిగే హింసను నివారించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఎన్ఎస్ఎస్ సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి రమేష్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా హింస నిరోధక దినోత్సవ చారిత్రక క్రమాన్ని వివరించారు. ప్రముఖ న్యాయవాది టీ. ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ స్త్రీలు విద్యను అర్జించి విద్య ద్వారా హింస నుంచి కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణ సంచార ఐసిటిసి సేవా వాహనాన్ని ప్రారంభించిన




**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 25:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా ముఖ్యంగా గిరిజన దూర ప్రాంతాల ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి రోగులకు సేవలందించుటకు మొబైల్ ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ %ఽ% టెస్టింగ్ సెంటర్ ఐ సి టి సి వాహన సేవలు మరింత కీలకం కానున్నాయని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ రాష్ట్ర ఎయిడ్స్ వ్యాధి లో సంచలనంగా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణకు కొత్త సంచార ఐ సి టి సి వాహన సేవా వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంచార ఐ సి టి సి వాహనం ఇంటింటికి వెళ్లి కౌన్సెలింగ్, టెస్టింగ్ అవగాహన కార్యక్రమాలను అందించనున్నదని తెలి పారు ఈ చర్య ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ

ముందడుగు చర్యగా తేలికైన యాక్సెస్ సదుపాయాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తు ప్రజలకు వ్యాధి పై అవగాహన పెంచేందుకు ఈ వాహనం కీలక పాత్రపోషిం చనున్నదన్నారు. ఈ సేవ ద్వారా ప్రజలకు స్వచ్ఛ మైన, నిష్పక్ష పాత హెచ్ఐవి పరీక్షలు చేయించుకునే అవకాశ%శీ% కల్పించి, ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని తగ్గించడానికి సహాయపడుతుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి . కృష్ణ మూర్తి నాయక్ మాట్లా డుతూ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సమకూ ర్చిన సంచార హెచ్ఐవి కౌన్సిలింగ్ పరీక్ష కేంద్రాల కేంద్రాన్ని జిల్లాకు కేటాయిం చడం జరిగిందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైద్య కేంద్రాలకు దూరంగా ఉండి హెచ్ఐవి సర్వీసెస్ అందుకోలేని ప్రదే శాలకు మరియు హై రిస్క్ జనాభా ఉన్న ప్రదేశాలకు, పారిశ్రామిక కేంద్రాలలో పని చేస్తున్న వలస కూలీలకు జిల్లాలోని పాజిటివ్స్ తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాలలో ఈ మొబైల్ ఐ సి టి సి సంచార వాహనం సేవలందిస్తుందన్నారు ఈ మొబైల్ ఐ సి టి సి కేంద్ర%శీ% దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందితో మరియు స్వచ్ఛంద సేవా సంస్థ లతో ఇతర వాలంటీ ర్స్ వ్యవస్థతో కలిసి పనిచేస్తుందని ఈ కేంద్రంలో హెచ్ఐవి ఎయిడ్స్ కి సంబంధించిన సంపూర్ణ సమాచారాన్ని , కరపత్రాలు వీడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే నిమి త్తం నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ మరియు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అల్లూరి సీతారామరాజు జిల్లాకు ఈ సంచార హెచ్ఐవి కౌన్సిలింగ్ , పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం జరిగిందని, కావున జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఐవి బారిన పడకుండగా ప్రతి ఒక్కరు తెలుసుకొని జాగ్రత్త పడాలని ఆయన సూచించారు. జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టిబి నియంత్రణ అధికారి డా.కిరణ్ కుమార్ ప్రసంగిస్తూ ఈ సంచార హెచ్ఐవి కౌన్సి లింగ్, పరీక్ష కేంద్రంలో ఒక కౌన్సిలర్ ల్యాబ్ టెక్నీషియన్ , అటెండర్ డ్రైవర్ ఉంటారని వారు ప్రతి రోజు హెచ్ఐవి టిబి, సుఖ వ్యాధులపై అవగాహన కల్పిస్తారని ఆయనే తెలియజేశారు.ఈ సేవలో ఐసీటీసీ కౌన్సిలర్లు, పి పి టి సి టి కౌన్సిలర్లు కూడా నియమి తులుగా ఉండి, వ్యక్తిగత రహస్యత కు పూర్తి గౌరవం ఇవ్వబడుతుంద న్నారు. సంచార ఐసిటిసి వాహనం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మరింత మందికి వైద్య సేవలు చేరే బాటలో రాష్ట్రం సుస్థిర మరియు సమగ్ర ఎయిడ్స్ నియంత్రణ విధానాలను అమలు చేస్తోందన్నారు జిల్లా ప్రజలు ఈ సదుపాయాల ను వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు నిర్వ హించు కుంటూ ఆరోగ్య వంతమైన పరిపూ ర్ణమైన జీవనాన్ని గడపాలన్నారు

ఈ కార్యక్రమంలో , ఎ టెక్నికల్ నిపుణులు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉద్యోగులు, డి ఎం డి ఒ ఎస్ చిరంజీవి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వి కిరణ్, కైలాష్,చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## దామనపల్లి పంచాయతీలో రైతన్న మీకోసం కార్యక్రమం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 25:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం, దామనపల్లి పంచాయతీ పరిధిలో అగ్రికల్చర్ అసిస్టెంట్ కోసూరు ఉషా రాణి ఆధ్వర్యంలో 'రైతన్న మీ కోసం' కార్యక్రమాన్ని మంగళవారం బోర్రమామిడి, దొడ్డికొండ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. రైతులతో ప్రత్యక్షంగా మమేకమై, వారి సమస్యలను తెలుసుకోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పేసా మండల ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు పాల్గొని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహిస్తున్నదీ, దాని లక్ష్యాలు, ఉద్దేశాలను రైతులకు వివరించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అని సూచించారు. లాభసాటి వ్యవసాయం వైపు రైతులు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గేమ్మెల చిలకమ్మా గ్రామ పెద్దలు గెమ్మెల సుబ్బారావు, వసుపరి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంటలు శాస్త్ర యువదానం పై రైతులకు అవగాహన





**పద్మనాభం, పెన్ పవర్, నవంబర్ 25** :మండలంలోని కోవ్వాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (ఎపిసి ఎన్ఎఫ్ఏ) ఆధ్వర్యంలో రబీ డ్రై సోయింగ్ డబ్ల్యు డి పద్ధతులు లో సాగు చేస్తున్న వరి పంటలో పంట కొత్త ప్రయోగం సీసీ ఈ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అల్లంసెట్టి మోహన్ రావు రీజినల్ ఆఫీసర్ ప్రకాశ్, ఆర్టీవో హేమసుందర్ ,మోడల్ మండల థీమాటిక్ లీడ్ గణేశ్ కుమార్ ఎన్ ఎఫ్ ఏ హెచ్ ఆర్ చక్రవర్తి అలాగే ప్రకృతి వ్యవసాయ సిబ్బం ది పాల్గొన్నారు.రైతులకు పంట శాస్త్రీయంగా ఎలా పెరుగుతుందో, అలాగే వరి పంటలో పంట కొత్త ప్రయోగం సి సి ఈ నిర్వహణ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు.

పంట కొత్త ప్రయోగం సమయంలో సేకరించా ల్సిన పారామితులు–పది రకాల పద్ధతుల్లో రైతులకు వివరించారు.

ఈ పరామితుల ఆధారంగా వరి పంటలో వేరుల అభివృద్ధి, మొక్కల పెరుగుదల, పంట నాణ్యత, ధాన్యాల సంఖ్య, మొత్తం దిగుబడిపై రైతులకు వివరణ ఇచ్చారు.

కోవ్వాడ గ్రామ రైతులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటల శాస్త్రీయ అంచనా విధానాలపై మంచి అవగాహన పొందారు.

# కాకులు గడ్డ గ్రామంలో ప్రమాదం-రోడ్డు దురస్థితిపై ప్రజల ఆవేదన

**తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల వేడుకోలు**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 25:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం, అమ్మవారి దారకొండ పంచాయితీ పరిధిలోని కాకులు గడ్డ గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగిన దుర్ఘటన స్థానికులను కలచివేసింది.స్థానిక వ్యక్తి కొర్ర తిరునాద్ కాఫీ తోట నుంచి ఇంటికి వస్తుండగా కాలు జారి పడిపోవడంతో, వెనుక భాగముతో పాటు తలకు తీవ్రగాయాలు అయ్యాయి. గాయపడిన వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు గ్రామస్తులు ప్రయత్నించినా, రహదారి అత్యంత దురస్థితిలో ఉండటంతో అంబులెన్స్ గ్రామానికి చేరుకోవడం కష్టమైంది. ఈ నేపథ్యంలో జంత్రంగి లక్ష్మి, జంత్రంగి చిట్టిబాబు తదితరులు అత్యవసర పరిస్థితుల్లో గాయపడిన వ్యక్తిని బైక్‌పైనే ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోడ్డు బాగా దెబ్బతిన్న కారణంగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు వెల్లడించిన వివరాల ప్రకారం "తారు రోడ్డు మంజూరు అయ్యి ఆరు సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికీ పూర్తి కాలేదు. అంబులెన్స్ సైతం రాలేని స్థితి. ఇలాంటి ప్రాణాపాయ పరిస్థితుల్లో చాలా ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం, కలెక్టర్, పీఓ వెంటనే స్పందించి ఈ రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం." ప్రాణాలతో పోరాడుతున్న గ్రామస్థుల కోసం కనీస మౌలిక వసతులు అందించాలని, రోడ్డు పనులను అత్యవసరంగా పునఃప్రారంభించి పూర్తి చేయాలని గ్రామ ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# సినిమా హీరోగా అరికట్ల ఆంజనేయులు(అంజి)



**పలువురు అభినందనలు**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 25:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఆర్ వి నగర్ గ్రామానికి చెందిన యువకుడు, వైసిపి నాయకుడు అరికట్ల ఆంజనేయులు( అంజి) సినిమా హీరోగా నటిస్తున్నారు. ఆర్కే మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎ.రాజ్ కుమార్ నిర్మాతగా పీకే నాయుడు దర్శకత్వంలో తెరకెక్కనున్న పవిత్ర ఫైల్స్ చిత్రంలో అంజి కథానాయకుడిగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో అంజికి జంటగా చందన నటిస్తున్నారు. అంజి సినీ హీరోగా పరిచయం అవుతుండటంతో మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు. ఆయన చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నారు.

# కష్టపడే కార్యకర్తలకు వై సి పి లో గుర్తింపు



- పార్టీ ఆవిర్భవం నుండి ఉన్న వారికే బాధ్యతలు
- జీవీఎంసీ 78,79 వార్డు పరిశీలకుడు గా మాడిశ అప్పలరాజు

**గాజువాక :పెన్ పవర్ ,నవంబర్ 25**

వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భవం నుండి ఉంటూ వైసీపీ బలోపేతం కి కృషి చేస్తూ సచివాలయాల కన్వీనర్ గా నిశ్వార్ధం గా బాధ్యతలు నిర్వర్తించిన జీవీఎంసీ 88 వార్డు వైసీపీ నాయకులు మాడిశ అప్పలరాజు ని పార్టీ అధిష్టానం జీవీఎంసీ 78,79 వార్డు పరిశీలకులు గా నియమించింది. పార్టీ లో కార్యకర్తగా మొదలై నేడు నాయకులు గా బాధ్యతలు చేపట్టారు. రెండున్నర దశబ్దలు గా రాజకీయ ప్రస్థానంలో అనేక బాధ్యతలు నిర్వహించి ప్రజలు కి సేవ చేయటం లో ముందు ఉంటూ పార్టీ గెలుపు కి కూడా గతంలో కృషి చేసారు. వార్డు లో వైసీపీ పార్టీ కి కీలక నాయకులు గా వ్యవహరిస్తూ పార్టీ ఆదేశాలు మేరకు కార్యక్రమాలు చేపడుతూ ఉండేవారు. దీనితో గుర్తింపు వచ్చిన మాడిశ అప్పలరాజు కి కీలక బాధ్యతలు ఇవ్వటం పట్ల కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కో కృషి చేసి ప్రజలు సమస్యలు పట్ల పోరాడి పరిష్కారం దిశగా పని చేస్తానని కార్యకర్తలు కి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు.

# సీలేరు గురుకుల పాఠశాలలో మెడికల్ క్యాంప్ నిర్వహణ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 25:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం, సీలేరు ప్రభుత్వ గురుకుల బాలుర పాఠశాలలో వైద్యాధికారి డాక్టర్ పసుపులేటి నారాయణరావు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించబడింది. క్యాంప్‌లో పిల్లలందరికీ వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు అందించారు.వైద్యాధికారి పిల్లలకు చలికాలంలో ఉదయం బ్రీదింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం, గోరువంతమైన నీటిని త్రాగడం, పర్యాప్తి వస్త్రాలు ధరించడం, ఆహారం సమర్థవంతంగా తీసుకోవడం, పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత శుభ్రత పాటించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో వైద్య సిబ్బంది పిల్లలకు భోజనాలు కూడా అందించారు. క్యాంప్‌లో ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ ఎన్. త్రినాధ్, స్కూల్ ఉపాధ్యాయులు, హెల్త్ సెక్రటరీ మర్రి గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లల ఆరోగ్యం మరియు పరిసరాల శుభ్రతకు ఎక్కువ దృష్టి పెట్టడం జరిగింది.

# అల్లూరులో ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 25** :మంగళవారం అల్లూరు విజ్ఞాన కేంద్రంలో మెడిక వర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా స్థానిక ప్రజలు విశేషంగా స్పందిం చారు. సుమారు 150 మంది ఈ శిబిరం ద్వారా వైద్య సేవలను పొందారు.

శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, పాప్స్ మీర్ (క్యాన్సర్) స్క్రీనింగ్‌తో పాటు అనేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు హాజరైన వారికి అవసరమైన ఉచిత మందులు కూడా అందజేశారు.వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన వై. కిరణ్‌కుమార్ మెడికల్ క్యాంప్ ఇంచార్జ్), ఆర్గనైజర్ కామేశ్వరరావు, చంద్రమౌళి మరో అనేక సేవా మిత్రులు పాల్గొని కార్యక్రమా న్ని సమర్థవంతంగా ముందుకు నడిపించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం అందుబా టులోకి తీసుకువస్తామని, వీటిని ఎక్కువ మంది ఉపయోగించుకోవాలని కోరారు.

# వార్డ్ లో అభివృద్ధి పనులను పరిశీలన





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,నవంబర్ 25 :** పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం 87వ పరిధిలో ప్రధాన కాలువ అభివృద్ధిలో భాగంగా సిదార్థ నగర్ నుండి అప్పికొండ ఏడుగుళ్ళు వరకు అభివృద్ధి చేయుటకు గెడ్డ ఇరువైపులా చెత్తను తొలిగించే ప్రక్రియ ప్రారంబించారు . ఈ పనులను పరిశీలించుటకు రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం వార్డ్ లో పర్యటించారు . సందర్బంగా మాట్లాడుతూ సిదార్థ నగర్ నుండి నేషనల్ హైవే వరకు ఉన్న ప్రధాన గెడ్డను అభివృద్ధి చేస్తున్నామని అందులో భాగంగా ఈ రోజు సిదార్థ నగర్ నుండి ఎడుగుళ్ళు వరకు ఉన్న గెడ్డ పనులు ప్రారంభం అయ్యాయాని. వార్డ్ అభివృద్ధికి నేను ఎప్పుడు కృషి చేస్తానని సంబంధిత కాంట్రాక్టర్ ను కలిసి జరుగుతున్న పనులలో నాణ్యత తగ్గకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రాజన్ రాజు, వర్రే రాంబాబు,బొట్టా ప్రకాష్, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ,డీవీ. సూరిబాబు, బొడ్డా సన్యాసి, బంగార్రాజు,జాన్ రమేష్, తుట్టా పైడిరాజు, సారిపల్లి కిరణ్, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఆకస్మికంగా ఈవీఎం గోదాములను పరిశీలింపు

**జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 25** :గ్రామీణ మండలం చినగదిలిలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదాముల్లో భద్రతా ప్రమాణాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ మంగళ వారం సాయంత్రం ప్రత్యక్షంగా పరిశీలించారు. నెలవారీ పర్యవేక్షణలో భాగంగా నిర్వహించిన ఈ సందర్శనలో, ఆయన గోదాములోని పరిస్థి తులు, సీసీ కెమెరాల పని తీరు, ప్రధాన ద్వా రంపై అమర్చిన సీల్స్‌ను పరిశీలించారు.

భద్రతా చర్యలు మరింత బలపడేలా అక్కడ విధుల్లో ఉన్న అధికారులకు, భద్రతా సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం విజిటింగ్ రిజిస్టర్‌లో సంతకాలు చేసి పర్యటన ను ముగించారు.

ఈ సందర్భంగా రెవెన్యూ విభాగం, ఎన్నికల శాఖ సిబ్బంది కలెక్టర్‌కు తోడుగా ఉన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమం

విశాఖలో జోనల్ టీమ్స్ సంతకాలను జిల్లా అధ్యక్షుడికి అందజేత







**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 25. :**మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగు తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విశాఖ జిల్లా లో వేగంగా సాగుతోంది. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ సంతకాల సేకరణ చేపట్టిన నేతలు ఈ రోజు సేకరించిన సంతకాలను విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు కి అందజేశారు.

ఈ కార్యక్రమంలో జోనల్ యువజన విభాగం అధ్యక్షుడు అంబటి శైలేష్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణి కుమా రి, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు గర్భాపు అనిల్ శర్మ, జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు మేరువ గణేష్, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి సబ్బవరపు శ్రీను, జిల్లా ఎంప్లా యీస్ %డ% పెన్షనర్స్ విభాగం ప్రధాన కార్యదర్శి బి. రామిరెడ్డి పాల్గొన్నారు.

అలాగే విశాఖ జిల్లా ఐటీ వింగ్ జనరల్ సెక్రటరీలు ఖాదర్, డానియల్, లావణ్య రెడ్డి, సెక్రటరీలు శ్యామ్, జయ, ధర్మవతి, వార్డు అధ్యక్షులు శ్రీను, వెంకటరమణ, శ్రీకాంత్, వెంకటేష్, బాషా, సాయి బాబా, కుసుమ రెడ్డి, సురేష్, భాస్కర్, ఉస్మాన్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు.

ప్రజల ఆరోగ్య హక్కుల పరిరక్షణ కోసం ఈ సంతకాల పోరు కొనసాగుతుందని నాయకులు తెలిపారు.

### వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది

- దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 25:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం మంగళవారం గూడెం కొత్త వీధి మండలం, దేవరపల్లి గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక సర్పంచ్ సిరి బాల బుజ్జి బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఆయన వివరించినట్లుగా, రైతాంగం లాభాల బాట నడిచే దిశలో వ్యవసాయం, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, అధికారులు, గ్రామ ప్రతినిధులు పాల్గొని, పథకాల ప్రాముఖ్యతపై అవగాహన పెంచారు. ఉపసర్పంచ్ గుమ్మడి రాజు, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పాడి శ్రీనివాసరావు, పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు లకే రామారావు, కార్యదర్శి తూబేరి కుమారి, నాయకులు పాంగి రాజారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వాసుపల్లి సేవలే దక్షిణానికి బలం





- యువత వైసీపీ వైపు ఆకర్షణ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 25 :**దక్షిణ నియోజకవర్గంలో వాసుపల్లి గణేష్ కుమార్ అందిస్తున్న నిరంతర సేవా కార్యక్రమా ల వల్ల ఆయనకు ప్రజల్లో ఉన్న బ్రాండ్ ఇమేజ్ మరింత బలపడుతోందని 38వ వార్డు అధ్యక్షు డు గురజాపు రవి తెలిపారు. ఆసీలమెట్ట కార్యా లయంలో మంగళవారం 38వ వార్డు పరిధి నుండి పలువురు యువకులు గురజాపు ర??, చాపల నూకరాజు (బుడ్డి) ఆధ్వర్యంలో వైయ స్సార్సీపీలో చేరారు. కొత్తగా చేరిన నాయకు లకు వాసుపల్లి గణేష్ కుమార్ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వాసుపల్లి గణేష్ కుమార్, మంచి ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పుడూ గుర్తిస్తారు. వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధిపై ఆసక్తి ఉన్న ప్పటికీ నవరత్నాలు అంటూ రెట్టింపు పథకాలు వాగ్దానం చేసిన కూటమిని నమ్మి ప్రజలు ఇప్పు డు మోసపోయినట్లు భావిస్తున్నారు" అని పేర్కొ న్నారు. చేసిన తప్పును సరిదిద్దుకోవ డానికి యువత ముందుకు వస్తుండటం సంతోషకర మని, తమ ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పే సమయం దగ్గర పడిందని ఆయన అన్నారు.

నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పట్టించు కునే నాయకత్వం ప్రస్తుతం లేకపోవడం విచార కరమని వాసుపల్లి వ్యాఖ్యానించారు. పాత పట్టణం సర్వ మతాల సమసమాజానికి నిలయ మని, ముఖ్యంగా మత్స్యకారులు, ముస్లిం మరి యు క్రైస్తవ సోదరుల కోసం ఎప్పుడూ అండగా ఉంటానని అన్నారు.

వాసుపల్లి నాయకత్వాన్ని దూరం చేసుకునే ప్రయత్నాలు జరిగినప్పటికీ ప్రజలు మళ్లీ ఆయ నను నాయకుడిగా కోరుకుంటున్నారని గురజా పు రవి పేర్కొన్నారు. దక్షిణ నియోజకవర్గానికి వాసుపల్లి సేవలు అవసరమని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు గృహ రుణ సమస్యలపై సమన్వయ సమావేశం





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 25 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో టిక్కో హౌస్, పద్మనాభనగర్, ములగడా ప్రాంతాలకు చెందిన లబ్ధిదారుల గృహ రుణ సమస్యలపై సమన్వయ సమావేశం జరిగింది. గతంలో ఇళ్లు మంజూరై ఉన్నప్పటికీ, బ్యాంకు రుణాలు నిలిచిపోవడంతో అనేక మంది లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ సమస్యను పరిగణనలోకి తీసుకున్న గణబాబు, జీవీఎంసీ అధికారులు, ప్రైవేట్ బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత విభాగాల సిబ్బందితో సమీక్ష నిర్వహించి, లబ్ధిదారులకు వీలైనంత త్వరగా రుణాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాంకు అధికారులు కూడా దీనిపై సానుకూలంగా స్పందించారు.

ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టీడ్కో హౌస్ లను నిర్లక్ష్యం చేసి పనులు నిలిచిపోయేలా వదిలేయడం ఎంతో బాధాకరం. లబ్ధిదారులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న గృహ స్వప్నం నెరవేర్చేందుకు ఇప్పుడు ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టిక్కో హౌస్ లబ్ధిదారులు గణబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ తమ సమస్యలు పరిష్కార దిశగా కదులుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, బ్యాంకు అధికారులు, జీవీఎంసీ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సమావేశం వల్ల చాలా రోజులతో నిలిచిపోయిన రుణ మంజూరు ప్రక్రియకు పునరుద్ధరణ లభించింది.

## వైజాగ్‌లో విజయశ్రీ బ్లడ్ సెంటర్‌పై సీజ్

### నాణ్యతా లోపాలతో కార్యకలాపాలకు బ్రేక్




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 25 :**మహారాణి పేట బుధవారపు గార్డెన్స్‌లోని విజయశ్రీ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎం/ఎస్ విజయశ్రీ బ్లడ్ సెంటర్‌ను అధికారులు సీజ్ చేసి, లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేశారు. ఇటీవల ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలపై జరిగిన ఆకస్మిక తనిఖీల్లో తీవ్ర నిబంధనల ఉల్లంఘనలు బయటపడినట్లు డ్రగ్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు వెల్లడించారు.



తనిఖీల సందర్భంగా అర్హత లేని సిబ్బందితో రక్త సేకరణ, వైద్య అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, అలాగే నిర్దేశిత నాణ్యత ప్రమా ణాలు పాటించకపోవడం వంటి పెద్ద ఎత్తున లోపాలు ఉన్నట్లు గుర్తించినట్టు తెలిపారు. ఈ అంశాలన్నింటిని పరిగణలోకి తీసుకుని, ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ మరియు లైసెన్సింగ్ అథారిటీ ఎం. పాండురంగ ప్రసాద్ ఆదేశాల మేరకు బ్లడ్ సెంటర్ యొక్క అన్ని కార్యకలాపాలను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు నిలిపివేశారు.

రక్త సేకరణలో నాణ్యత లోపాలు ఉండటం వల్ల రక్త మార్పిడి సమయంలో తీవ్రమైన రియాక్షన్లు రావచ్చని, ఇది ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉన్నందున ఇలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని అధికారులు స్పష్టం చేశారు. అర్హత కలిగిన వైద్య అధికారులు, శిక్షణ పొందిన సిబ్బంది సమక్షంలోనే బ్లడ్ బ్యాంక్ కార్యకలాపాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించాల్సిందే అని వారు హితవు పలికారు. నిబంధనలు ఉల్లంఘించిన లైసెన్సుదారులపై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం తొలి సమావేశం







**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 25 :** విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం (రిజి. నం. 500/82) నూతనంగా ఏర్పడిన కార్యవర్గం తొలి సమావేశం ఈరోజు సీతమ్మధారలోని హెచ్.బి కాలనీ, జీ.వి.ఎం.సీ, ఎం.ఎం.టి.సీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా జరిగింది. నూతన కమిటీ ఏర్పాటైన తర్వాత ఇది మొదటి అధికారిక సమావేశం కావడంతో సంఘ సభ్యులు భారీగా హాజరయ్యారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు ముసిడిపల్లి రమణ మాట్లాడుతూ ఈ నూతన కమిటీ మూడేళ్ల పాటు నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి సమర్పితంగా పనిచేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో సంఘానికి స్వంత కార్యాలయం నిర్మించాలనే లక్ష్యంతో చురుకుగా చర్యలు తీసుకుంటాం అన్నారు.

నాయి బ్రాహ్మణుల ఐక్యత, వృత్తి అభివృద్ధి, ప్రభుత్వంతో సమన్వయం వంటి అంశాలపై దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. అధ్యక్షులు కోడూరు గణపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వం సహకారంతో ఆర్థికంగా వెనుకబడి ఉన్న నాయి బ్రాహ్మణులకు మేలుచేసే విధంగా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తమ వృత్తి పరంగా ఎదురవుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలను సాధించేందుకు సంఘం కృషి చేస్తుందని అన్నారు. ప్రధాన కార్యదర్శి నరవ పైడిరాజు మాటలు ఈ సంఘం దశలవారీగా అభివృద్ధి చెందుతూ, విశాఖ జిల్లాలోని అన్ని నాయి బ్రాహ్మణులను ఒకే వేదికపైకి తీసుకువస్తుందని చెప్పారు. ఇటీవలి కాలంలో వేరే కులాల వ్యక్తులు స్థాపిస్తున్న కార్పొరేట్ సలోన్లు నాయి బ్రాహ్మణ వృత్తిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వినతిపత్రం ద్వారా తెలియజేసి, ఈ వృత్తి నాయి బ్రాహ్మణులకే ప్రత్యేకంగా సంబంధించిందని, దీనిపై ప్రభుత్వం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో కోశాధికారి గోవాడ సురేష్ కుమార్, అధికార ప్రతినిధి బల్లంకి వెంకట్రావు, జిల్లా ఆర్గనైజింగ్ కన్వీనర్ ముచుపల్లి అయ్యప్ప, మహిళా అధ్యక్షురాలు కోడూరు చంద్రకళ, వర్కింగ్ అధ్యక్షులు చింతపల్లి సూర్య,

ఉపాధ్యక్షులు మల్లువలస వర్మ, పుల్లేటికుర్తి సూర్యారావు, నరవ ఈశ్వరరావు కార్యవర్గ సభ్యులు గోల్కొండ రామకృష్ణ, రాజన్న నాగరాజు, తుంపాల శంకర్రావు, బుద్ధాపు శ్రీను, పట్నాల కిషోర్, యువజన అధ్యక్షులు చింతపల్లి సూర్యనారాయణ, నియోజకవర్గ ఇన్‌చార్జులు పొట్నూరు శంకర్రావు, కూర్మాపు ప్రసాద్, గోల్కొండ కర్ణాకర్, తోటపల్లి నారాయణరావు, తగరంపూడి రాము, మడుతూరి శ్రీను, తాడుతూరి అప్పారావు, టెలిగ్రాపు సుందర్రావు, ఆతవ ఈశ్వరరావు, మీసాల రామారావు, ఉప్పాడ ఎల్లారావు, ఈ కార్యవర్గ సభ్యులు పలు కీలక తీర్మానాలను ఆమోదిస్తూ సంఘ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని నిర్ణయించారు.

తీర్మానాలు – ప్రధానాంశాలు..

సమావేశంలో తీసుకున్న ముఖ్య తీర్మానాలు సంఘానికి శాశ్వత కార్యాలయం స్థాపన, నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు, కార్పొరేట్ సెలూన్ల వృద్ధి వల్ల వృత్తికి కలుగుతున్న నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం, సంఘ ఐక్యతను పెంచేందుకు గ్రామ, మండల స్థాయి కమిటీల ఏర్పాటు, యువతకు వృత్తి విద్య, శిక్షణా కార్యక్రమాలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశం విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం కోసం భవిష్యత్ కార్యాచరణకు బలమైన పునాది వేసింది. కొత్త కమిటీ ఉత్సాహంతో పనిచేస్తూ వృత్తి పరిరక్షణ, సంఘ ఐక్యత, ప్రభుత్వ మద్దతు వంటి అంశాల్లో ముందుచూపుతో నిర్ణయాలు తీసుకోవడం ప్రశంసనీయం.

# రైతన్న క్షేమమే కూటమి ప్రభుత్వా లక్ష్యం.

రైతన్నా..మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 25. పెన్ పవర్.** రైతన్న బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్ %ɑ% కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు.గుమ్మలక్ష్మీపురం మండలం పెదఖర్జ గ్రామంలో మంగళవారం నాడు రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.ప్రజాప్రతినిధులు,వ్యవసాయ అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ భాగంగా రైతులు కోసం చేపట్టిన కార్యక్రమాలు,భవిష్యత్తులో ఏం చేయబోతుందనే అంశాలను రైతులకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని,సూపర్ సిక్స్ హామీలో భాగముగా అన్నదాత సుఖీభవ రెండు విడతలుగా 14000 రూపాయలు రైతులు ఖాతాలో జమ చేసిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిదే అని అన్నారు.రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చర్యలు,ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.ఉద్యాన రైతులకు డ్రిప్,బిందు సేద్యం రైతులకు అనేక విధాలుగా ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉందని అన్నారు.రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిపించికొని దానిపై రైతులందరూ కూడా మక్కువ చూపించాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రతి రైతు ఇ క్రాఫ్ట్ పద్ధతి చేసుకోవాలని ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలను పొందాలంటే తప్పనిసరిగా రైతులందరూ ఈ క్రాఫ్ట్ చేసుకోవాలని రైతులకు సూచించారు.వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేసిన మినుము విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.గ్రామస్తులు పలు సమస్యలపై ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు.పిఎండిఎస్ నవధాన్యాల సాగు అవగాహన కోసం ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించి,వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి,మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,బిజెపి ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం,నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు మండంగి భూషణరావు,మాజీ సమితి అధ్యక్షులు వెంపటాపు భారతమ్మ,పిఎఓ పల్లేరిక శంకర్రావు,మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు,డుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్,స్థానిక సర్పంచ్ మండంగి మల్లేష్,పశు వైద్యులు,పి లక్ష్మణరావు, బిజెపి మండల కన్వీనర్ కడ్రక అప్పలస్వామి,మాజీ కన్వీనర్ సుదర్శన్ రావు,సచివాలయ,ప్రకృతి వ్యవసాయం సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 89వ వార్డు ఎల్లప్పవానిపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రూ.15 లక్షల జీవీఎంసీ నిధులతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణ ప్రారంభం
ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ దాడి వెంకట రమేష్





విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 25 : జీవీఎంసీ 89వ వార్డు పరిధిలో అభివృద్ధి పనులకు మరింత ఊపుదొరికింది. వార్డు ప్రధాన కార్యదర్శి గవ్వ భాస్కర్ ఆధ్వర్యంలో, జీవీఎంసీ నుండి మంజూరైన రూ.15 లక్షల నిధులతో సీసీ రోడ్లు మరియు కాలువల నిర్మాణ పనులకు ఈరోజు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ హాజరయ్యారు. ఆయన సంప్రదాయంగా కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులును ప్రారంభించారు. స్థానిక ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థంగా వినియోగించి, వార్డు అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని కార్పొరేటర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బి. విజయ్ కుమార్, స్థానిక కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు సహా ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరు సంయుక్తంగా పాల్గొని అభివృద్ధి కార్యక్రమానికి అండగా నిలవడం ఈ కార్యక్రమానికి విశేషంగా మారింది. స్థానికులు తమ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. సీసీ రోడ్లు, కాలువలు సిద్ధం కావడం వల్ల వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తగ్గి, రాకపోకలు సులభతరం కానున్నాయని అభిప్రాయపడ్డారు.

## కాత్రావులపల్లి - సీతానగరం బీటీ రహదారికి శంకుస్థాపన



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 25 :** జగ్గంపేట మండలం కాత్రావులపల్లి నుండి సీతానగరం వెళ్లే రహదారికి రూ.2 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ భూమి పూజ చేశారు. ముందుగా కాత్రావులపల్లి గ్రామం విచ్చేసిన ఎమ్మెల్యే నెహ్రూకు కాత్రావులపల్లి గ్రామ టిడిపి నేత ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక గుంతలు లేని రహదారులే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మత్తు పనులు నిర్వహించామన్నారు. నూతన రహదారుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ ఏయు ఇంజనీర్స్,షాన్ చారిటీ ఫౌండేషన్ సభ్యుల సేవా కార్యక్రమం

చెరువులవేనం, మేఘూల కొండ ప్రాంతాల్లో దుస్తుల పంపిణీ







**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 25 :-** చింతపల్లి మండలం లమ్మసింగి పంచాయతీ పరిధిలోని చెరువులవేనం, మేఘూల కొండ ప్రాంతాల్లో నివసించే గిరిజన కుటుంబాలకు శీతాకాలం దృష్ట్యా చీరలు, పంచలు, దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎవర్‌గ్రీన్ ఇంజనీర్స్ సహకారంతో, షాన్ చారిటీ ఫౌండేషన్ మరియు పర్యాటక శాఖ మేనేజర్ సూరెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు.

లమ్మసింగిలో శీతాకాలం సమయంలో ఉష్ణోగ్రతలు తరచుగా 6–7 డిగ్రీల వరకు పడిపోతాయి. కొండలపై, అడవుల్లో నివసించే గిరిజనులు తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, వారికి సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు 120 మంది గిరిజనులకు చీరలు, పంచలు, దుస్తులు మరియు కొంత శీతాకాల రక్షణ సామగ్రి అందజేశారు. అందిన సహాయంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది చలి తీవ్రంగా ఉంటుంది. బయట పనులు చేయడం కష్టమవుతుంది. ఇలాంటి సమయంలో ఇచ్చే దుస్తులు చాలా ఉపయోగపడతాయి అని గ్రామ పెద్దలు తెలిపారు.

సమాజానికి తిరిగి సేవ చేయడం మా కర్తవ్యమనే భావన ఇంజనీర్స్

ఈ కార్యక్రమానికి ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన 15 మంది ఇంజనీర్స్ దాతలుగా హాజరయ్యారు. పర్యాటక ప్రాధాన్యం ఉన్నా, అభివృద్ధిలో వెనుకబడిన గిరిజన గ్రామాలకు సహాయం అందించడం మా బాధ్యత అని వారు పేర్కొన్నారు.

లమ్మసింగి పంచాయతీ మాజీ సర్పంచ్ కె. రఘునాథ్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.

లమ్మసింగి పర్యాటకంగా ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చుకుంటోంది. అదే సమయంలో ఇక్కడి స్థానిక గిరిజనుల అభివృద్ధికి సామాజిక వర్గాలన్నీ సేవ కార్యక్రమాలు మరింత విస్తరించాలని మాజీ సర్పంచ్ రఘునాథ్ కోరారు చేయూతనివ్వాలి అని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రతి శీతాకాలంలో ఇలాంటి సేవ మా సంప్రదాయం ఫౌండర్ అప్పలనాయుడు

షాన్ చారిటీ ఫౌండేషన్ ఫౌండర్ సూరెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధితో పాటు స్థానిక గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని మా ఆశయం. ప్రతి శీతాకాలంలో లమ్మసింగి ప్రాంతాల్లో గిరిజనులకు సేవా కార్యక్రమాలు చేపట్టడం మా సంప్రదాయం అయింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోపాలపట్నం పరిధిలో స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు

- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ట్రాఫిక్ సీఐ సురేష్ కుమార్ హెచ్చరిక






**విశాఖపట్నం, పెన్ పవర్, నవంబర్ 25 :**గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీఏ శాఖ సంయుక్తంగా స్కూల్ బస్సులు మరియు ఆటోలకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ కే. సురేష్ కుమార్, ఆర్టీఏ ఇన్స్పెక్టర్ కె. రాజారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీలలో బాలాజీ, మినర్వా తదితర పాఠశాలలకు చెందిన వాహనాల పత్రాలు, భద్రతా ప్రమాణాలు విశ్లేషించారు. తనిఖీల్లో భాగంగా బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్లు, పొల్యూషన్ నార్మ్స్, డ్రైవింగ్ లైసెన్సులు, వాహన బీమా, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, భద్రతా పరికరాల లభ్యత వంటి అంశాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా సీఐ సురేష్ కుమార్ మాట్లాడుతూ స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు కట్టుబడి పాటించాలి, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదు, ఫిట్నెస్ లేని వాహనాలను స్కూల్స్ రోడ్డుపైకి పంపకూడదు, డ్రైవింగ్ లైసెన్సులు లేని వ్యక్తులకు బస్సులు ఇవ్వడం తీవ్ర నేరం అని స్పష్టం చేశారు. సీఐతో పాటు ఉన్న ఆర్టీఏ ఇన్స్పెక్టర్ రాజారావు మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం కలిగించే విధంగా నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలు తక్షణం సీజ్ చేయబడతాయని హెచ్చరించారు. యాజమాన్యాలు తమ డ్రైవర్లను సక్రమంగా వైరిఫై చేసుకుని, పాఠశాల వాహనాల భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అలాగే ఈ డ్రైవ్ లో భాగంగా స్కూల్ ఆటోలను కూడా తనిఖీ చేసి, అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించరాదని ఆటో డ్రైవర్లకు సూచనలు జారీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని ఆటో మరియు ఇతర ప్రైవేట్ వాహనాలపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ అధికారులు, గోపాలపట్నం ట్రాఫిక్ ఎస్ఐ సూరిబాబు తదితర సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు సంబంధిత పాఠశాల యాజమాన్యాలకు అవసరమైన సూచనలు అందజేశారు.

## మావోయిజం వద్దు ఏకస్వరంతో గ్రామస్తులు శాంతి ర్యాలీ





**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 25 :-** చింతపల్లి మండలం అన్నవరం లో మావోయిస్టుల బాధిత గ్రామాల ప్రజలు మంగళవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అన్నవరం, తమ్మింగుల, బెన్నవరం, లోతుగడ్డ గ్రామాలకు చెందిన పలువురు గ్రామస్తులు భయాందోళనల్లో జీవిస్తున్న నేపథ్యంలో మావోయిస్టుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా గళం ఎత్తారు. యువత, మహిళలు, పెద్దలు, బాధిత కుటుంబాలు భారీగా ఆందోళనలో పాల్గొన్నారు. మావోయిజానికి నో చెప్పండి.. నినాదాలతో ఊగిసలాట

అన్నవరం ప్రధాన వీధి నుంచి ప్రారంభమైన ర్యాలీ గ్రామం అంతా ప్రదక్షిణం చేసింది. ప్రజలు మావోయిజానికి నో చెప్పండి

పల్లెకు శాంతి – అరణ్యానికి అభివృద్ధి కావాలి

హత్యలు ఆపు – ప్రజలను వదులు అంటూ నినాదాలు చేస్తూ శాంతియుతంగా మానవహారం ఏర్పాటు చేశారు. మావోయిస్టుల అన్యాయాలు, బలవంతపు వసూళ్లను తీవ్రంగా ఖండించారు.గ్రామస్థులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మావోయిస్టుల వేధింపులు, బలవంతపు డబ్బులు, ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని భయం ప్రజలను విపరీతంగా బాధిస్తోంది. ఇటీవల అమాయకులపై జరిగిన దాడులు మమ్మల్ని మరింతగా కలవరపెట్టాయి అని తెలిపారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ మావోయిస్టుల భయంతో ప్రజలు గ్రామాలు విడిచిపెట్టి వలసలు వెళ్లిపోయే స్థితి వచ్చింది. అడవి ప్రాంతాల్లో పాలన బలోపేతం కావాలి. పోలీసు రక్షణతో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలి స్థానిక యువత సంఘాలు, మహిళా మండళ్లు ర్యాలీలో పాల్గొని గ్రామాల్లో శాంతి%-%సౌహార్దం నెలకొల్పాలని కోరారు.పలువురు అధికారులు గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు త్వరిత భద్రతా చర్యలు చేపడతాం%ొ% అవసరమైన రక్షణ కల్పిస్తాం అని హామీ ఇచ్చారు.

# హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.1.5 లక్షల ఆర్థిక సహాయం



అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా అందజేత

**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 25 :** విధి నిర్వర్తనలో నిబద్ధతతో పనిచేసిన పోలీసు సిబ్బంది కుటుంబాలను ఆదుకునే స్ఫూర్తిదాయక ఉదాహరణగా, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల పోలీసుశాఖ 2003 బ్యాచ్ మేట్స్ ముందుకు వచ్చారు. ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో కన్నుమూసిన అనకాపల్లి జిల్లా కృష్ణ దేవిపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ కిల్లో దీనబంధు కుటుంబానికి రూ. లక్ష, 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా దివంగత కానిస్టేబుల్ భార్య కిల్లో రాధ, కుమారుడు నిఖిలేష్ విజయ్ (8)కు అందజేశారు. ఈ కార్యక్రమంలో 2003 బ్యాచ్ మెట్స్‌లో భాగమైన పోలీసు సిబ్బంది నాగరాజు, మహేష్, కాంతి కిరణ్, సత్యనారాయణ, రమణ, వరాహ బాబు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు. సహచరుడి కుటుంబానికి అండగా నిలిచేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఈ బ్యాచ్ మేట్స్ సేవాభావం అందరినీ ఆకట్టుకుంది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ విధి నిర్వహణలో సహచరుడిగా పనిచేసిన దీనబంధు కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన 2003 బ్యాచ్ మేట్స్ సేవాభావం ప్రశంసనీయము. ఇటువంటి స్ఫూర్తి, సంఘీభావం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శం. కష్టకాలంలో ఒకరి కోసం అందరూ అండగా నిలబడాలని అన్నారు. హెడ్ కానిస్టేబుల్ దీనబంధు గత నెలలో తీవ్రమైన కిడ్నీ సమస్యతో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. కుటుంబానికి తగిన భరోసా కల్పించాలనే ఉద్దేశంతో సహచర బ్యాచ్ మేట్స్ ముందడుగు వేయడం పోలీసు శాఖలో సానుభూతి, బంధుత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

# చలనం లేని అధికారులు - చలానాలతో సరి..!





- పశువుల సేవలో పారిశ్శుధ కార్మికులు - కట్టడి చేయని అధికారులు
- రాత్రి,పగలు నడిరోడ్లపై తిష్ట ప్రమాదాలకు కారణమవుతున్న పశువులు
- పశువులు మనవారివే.!అధికారులకు ఇది మామూలే

**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 25:** జీవీఎంసీ జోన్ 2 పరిధి 11,12, వార్డులు బాలాజీ నగర్,అంబేద్కర్ విగ్రహం పరిసర ప్రాంతాలలో రాత్రి పగలు తేడా లేకుండా పశువుల సంచారంతో ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పశువులు యజమానులు సమీప ప్రాంతంలో ఉన్నప్పటికీ పశువులను రోడ్లపై వదిలేస్తున్నారు.ఉదయం సాయంత్రం రద్దీ సమయాలలో వాహన చోదకులకు నడిచి వెళ్లేవారు,ప్రధాన రహదారి కావడంతో విద్యార్థులు రోడ్లు దాటేందుకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఒక సందర్భంలో పశువుల పేడ వలన వాహనాల చక్రాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి,పశువుల పేడ వలన కాలు జారి దెబ్బలు తగిలిన సంఘటనలు అనేకం. ఈ విషయమై అధికారులకు జీవీఎంసీ సిబ్బందికి తెలియచేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని, ఇన్ని జరుగుతున్న పశువుల యజమానులు పశువులను కట్టడి చేయడం లేదని, అధికారులు పశువుల యజమానులకు వత్తాసు పలకడంతో చర్యలు తీసుకునేందుకు సిబ్బంది వెనకడుగు వేస్తున్నారని, ప్రజల ఒత్తిడి మేరకు తూతూ మంత్రముగా చలానా వేసి పశువులను వదిలిపెడుతున్నారని ప్రజలు అధికారుల తీరును తప్పబడుతున్నారు.

ప్రతిరోజు పశువుల సంచార ప్రాంతాలలో పశువుల వ్యర్థాలు తొలగించడం పారిశుద్ధ్య కార్మికులకు దినచర్యలో భాగంగా మారిపోయింది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పశువుల సంచారం పై చర్యలు చేపట్టి పశువుల యజమానుల పై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.రోడ్లపై సంచరిస్తున్న పశువులకోసం ప్రత్యేక ప్రాంతాన్ని కేటాయించాలని రోడ్లపై పశువులను వదిలిపెడుతున్న యజమానులు పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



# డిసెంబర్ 1న సీఎం చంద్రబాబు ఉంగుటూరు మండలంలో పర్యటన





**పెన్ పవర్ - ఉంగుటూరునవంబర్ 25:**

గొల్లగూడెంలో బహిరంగ సభా వేదిక - హెలిప్యాడ్ ఏర్పాట్ల పరిశీలన

డిసెంబర్ 1న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏలూరు జిల్లా ఉంగుటూరు మండల పరిధిలో పర్యటించనున్నారు. అధికారిక షెడ్యూల్ త్వరలో విడుదల కానున్నప్పటికీ, ఏర్పాట్ల కోసం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి నేతృత్వంలో మంగళవారం భారీ స్థాయిలో పరిశీలనలు నిర్వహించారు.

కైకరం, నారాయణపురం, ఉంగుటూరు, చేబ్రోలు, గొల్లగూడెం ప్రాంతాల్లో సమావేశాలు, పర్యటనకు సంబంధించిన చర్యలను అధికార యంత్రాంగం సమీక్షించింది. సీఎంవో నుంచి వచ్చిన ప్రత్యేక బృందంతో పాటు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆఫ్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఏలూరు ఆర్డీవో డాక్టర్ అచ్యుత అంబరీష్, డీఆర్డీఏ పీడీ విజయరావు, ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్, భీమడోలు-నిడమూరు సీఐలు విల్సన్, రజనీ కుమార్ తదితరులు పరిశీలనలో పాల్గొన్నారు.

గొల్లగూడెంలో బహిరంగ సభ - హెలిప్యాడ్

చేబ్రోలు-దేవులపల్లి ఆర్ %ఒ% బి రోడ్డులో గొల్లగూడెం వద్ద రామచంద్రపురం అడ్డరోడ్డు సమీపంలోని వ్యవసాయ పొలాల్లో సభా వేదిక ఏర్పాటు ఖరారైంది. దానికెదురుగా వాహనాల పార్కింగ్ స్థలం గుర్తించారు.

గొల్లగూడెం-నల్లమాడు మార్గంలో సూర్య స్కూల్ ఆవరణలో హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థలం ఎంపిక చేయగా, సమీపంలోనే కూటమి నాయకులు, కార్యకర్తలతో సీఎం సమావేశం నిర్వహించనున్నారు.

సీఎం చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ

సీఎం ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందించే కార్యక్రమంలో భాగంగా గోపీనాథపట్నం%-%చేబ్రోలుకు చెందిన రెండు పేద కుటుంబాలను గుర్తించారు.

గుడ్ల నాగలక్ష్మి -డైలాసిస్ పేషెంట్

కేదారి అరుణకుమారి- హీమోఫిలియా బాధితురాలు (గాయం అయితే రక్తస్రావం ఆగని వ్యాధి)

కలెక్టర్, ఎమ్మెల్యే మొన్నే ఇంటికి వెళ్లి వివరాలు సేకరించగా, డిసెంబర్ 1న సీఎం వారిని ప్రత్యక్షంగా కలసి పింఛను మొత్తాలు అందించనున్నారు.

రైతన్నా-మీకోసం కార్యక్రమం

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 'రైతన్నా - మీకోసం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. అనంతరం పార్టీ పరిస్థితులపై కూటమి నేతలతో సమావేశం జరుగుతుందని సమాచారం.

గత 18 నెలల్లో సీఎం చంద్రబాబు పోలవరానికి రెండు సార్లు పర్యటించగా, ఫిబ్రవరి 11న పీ-4 కార్యక్రమాన్ని ఆగిరిపల్లిలో ప్రారంభించారు. రానున్న గొల్లగూడెం పర్యటన నాలుగో పర్యటన కానుంది.

పరిశీలనలో పాల్గొన్న వారు

తెదేపా మండల అధ్యక్షుడు వేములపల్లి సుధీర్, ఎంపీడీవో రాజ్ మనోజ్, తహశీల్దారు పూర్ణచంద్ర ప్రసాద్, నాయకులు కడియా రవిశంకర్, సర్పంచులు రాంథే లక్ష్మీసునీత, కరపా వెంకట శ్రీనివాసరావు, సింగులూరి రామకృష్ణ, అక్కిన శేషు తదితరులు పాల్గొన్నారు.

1. గొల్లగూడెంలో హెలిప్యాడ్, సమావేశ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్
2. ఉంగుటూరు తహశీల్దారు కార్యాలయంలో సమీక్ష
3. బహిరంగ సభావేదికను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

## ఫిజియోథెరపీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- మండల విద్యాశాఖాధికారి చౌదరి



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 25 :** దివ్యాంగ చిన్నారులు, మానసిక వైకల్య బాధిత పిల్లలు విద్య, ఆరోగ్యపరంగా వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన భవిత కేంద్రాలలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని

మండల విద్యాశాఖాధికారి వి.ఆర్.కె. చౌదరి అన్నారు. పెద్దాపురం పట్టణంలో స్థానిక మహాత్మాగాంధీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఏవిధంగా విద్యను బోధిస్తున్నారు, వైద్య శిబిరం వివరాలను అక్కడ సిబ్బందిని ఎంఈవో అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు చికిత్స, సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసిందని, వివిధ కారణాలతో దివ్యాంగులైన చిన్నారుల బంగారు భవిష్యత్‌కు వీటి ద్వారా భరోసా ఇస్తోందని, వైకల్యాన్ని జయించి వారు జీవితంలో రాణించేందుకు మార్గం చూపుతోందని తెలిపారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలు అందించాలని, అలాగే మండల పరిధిలోని మూడు నుంచి 18 సంవత్సరాల వయస్సు గల శారీరకవైకల్యం గల పిల్లలందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కె. పద్మశ్రీ, భవిత సిబ్బంది బి. దుర్గాప్రసాద్ రెడ్డి, బి. ఆనందరావు, ఫిజియోథెరపిస్టు డాక్టర్ అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడను కలిసిన ప్రకాశం.. గుంటూరు .ఒంగోలు .జిల్లాల కాపు నాయకులు





**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 25**: రాష్ట్ర కాపునాయకుడు. జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు నెంబర్ 1 తెలుగు న్యూస్ ఛానల్ అధినేత మంచాల సాయి సుధాకర్ గుంటూరు, ప్రకాశం ,ఒంగోలు. ఏలూరు జిల్లాల కాపు నాయకులు మంగళవారం కిర్లంపూడి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు .ముద్రగడ తనయుడు ప్రత్తిపాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును ఈ సందర్భంగా ఆయన సాయిసుధాకర్ ఆమంచిలకు పరిచయం చేశారు .వారు ముద్రగడతో కొంతసేపు ముచ్చటించారు పద్మనాభం %శ్రీ%గారి తో తమకున్న పరిచయాన్ని ఈ కలయిక సందర్భంగా గుర్తు చేసుకున్నారు ముద్రగడ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో కాపు జాతికి కొండంత అండ ముద్రగడ అని ముద్రగడ పద్మనాభం వల్లనే రెండు తెలుగు రాష్ట్రాల్లో కాపు జాతి నాయకులకు జాతి బిడ్డలకు గుర్తింపు వచ్చిందన్నారు కాపులకు మంత్రి పదవులు ఎమ్మెల్యే టిక్కెట్లు పార్టీ పరమైన పదవులు సంఖ్య పెరగడానికి ముద్రగడ కాపు జాతి కోసం చేసిన ఉద్యమమే కారణమని ఈ విషయం జాతి నాయకులందరికీ తెలుసని వారన్నారు . ముద్రగడ వంటి నీతి నిజాయితీ నిబద్ధత కల నాయకులు నేటి రాజకీయాలలో లేరన్నారు .ఆయన పూర్తి ఆరోగ్యంతో కోలుకున్నారని జనవరి నెల నుండి ముద్రగడ ప్రజల్లోకి రాబోతున్నారని నెంబర్ వన్ తెలుగు ఛానల్ అధినేత మంచాల సాయి సుధాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తోటరామకృష్ణ పలు జిల్లాలకు చెందిన నాయకులు ముద్రగడను కలిసిన వారిలో ఉన్నారు.

## సుబ్బారాయుడు షష్టి సందర్భంగా భక్తులు మాల ధారణ..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 25:** కోరుకొండ సుబ్బారాయుడు 72వ షష్టి మహోత్సవం సందర్భంగా నూతన ఆలయంలో మొదటిసారిగా భక్తులు స్వామివారి మాల ధారణ చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాల ధారణ ధరించిన స్వాములు భక్తులకు దగ్గరుండి దర్శనం చేపిస్తారని పెద్దలు పిల్లలు అందరూ దర్శించుకునేలా భారీ ఏర్పాట్లు చేశారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ షష్టి మహోత్సవాలకు రాజకీయ ప్రజాప్రతినిధులు, చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని తెలియజేశారు.

# మహిళా సమైక్య జెండర్ సమానత్వ ర్యాలీ







**రౌతులపూడి పెన్ పవర్ నవంబర్ 25:**జెండర్ సమానత్వం కోసం పురుషులు మరియు మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు, వనరులు మరియు గౌరవం కల్పించడం అవసరం. దీని అర్థం లింగ భేదం లేకుండా అందరినీ వివక్ష లేకుండా చూడటం, విద్య, ఉపాధి, నాయకత్వం వంటి రంగాలలో సమాన అవకాశాలను అందించడం. దీనిని సాధించడానికి సరైన విధానాలు, చట్టాలు అవసరం అని మండల మహిళా సమైక్య అసిస్టెంట్ ప్రోగ్రాం మేనేజర్ త్రినాధమ్మ అన్నారు. మంగళవారం స్థానిక మహిళ సమైక్య కార్యాలయంలో జెండర్ సమానత్వం కోసం త్రినాధమ్మ మండల వ్యాప్త సమైక్య సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో ఆమె మాట్లాడుతూ లింగం అనే పదం పురుషుడు లేదా స్త్రీగా ఉండటంతో ముడిపడి ఉన్న ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక లక్షణాలు మరియు అవకాశాలను సూచిస్తుంది అన్నారు. చాలా సమాజాలలో, పురుషుడు లేదా స్త్రీ కావడం అనేది వివిధ జీవ మరియు శారీరక లక్షణాలకు సంబంధించిన విషయం మాత్రమే కాదు అని ప్రస్తావించారు. కుటుంబంలో, కార్యాలయంలో లేదా ప్రజా రంగంలో అయినా, పురుషులు మరియు స్త్రీల మధ్య సంబంధాలు స్త్రీలకు మరియు పురుషులకు తగిన ప్రతిభ, లక్షణాలు మరియు ప్రవర్తన యొక్క అవగాహనలను కూడా ప్రతిబింబిస్తాయి ఆమె తెలిపారు.

విద్యలో లింగ సమానత్వం పాఠశాల వ్యవస్థలోని ప్రతి బిడ్డకు ప్రయోజనం చేకూరుస్తుంది అన్నారు. విద్యను పొందిన బాలికలు ఆరోగ్యంగా మరియు ఉత్పాదకంగా ఉండటానికి, అధిక ఆదాయాలను సంపాదించడానికి మరియు వారి కుటుంబాలకు మెరుగైన భవిష్యత్తును నిర్మించడానికి ఎక్కువ అవకాశం ఉంది ఆమె తెలిపారు. ఇది అన్ని లింగాలకు ప్రయోజనం చేకూర్చే బలమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుంది మరియు సమాజంలో మెరుగైన ఆరోగ్యానికి దారితీస్తుంది వివరించారు. యు ఎన్ ఐ సి ఈ ఎఫ్ ప్రకారం , ఒక అమ్మాయి మాధ్యమిక విద్యను పొందినప్పుడు, ఆమె జీవితకాల సంపాదన నాటకీయంగా పెరుగుతుంది, జాతీయ వృద్ధి రేటు పెరుగుతుంది, బాల్య వివాహాల రేట్లు తగ్గుతాయి, పిల్లల మరణాల రేట్లు తగ్గుతాయి, ప్రసూతి మరణాల రేట్లు తగ్గుతాయి మరియు పిల్లల పెరుగుదల తగ్గుతుంది ఆమె తెలిపారు. అనంతరం మహిళా సమైక్య ఆఫీస్ నుండి జెండర్ సమానత్వం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీసీలు రత్నరాజు, సీత, మండల వ్యాప్త సిఎఫ్ లో మహిళా సంఘం ప్రతినిధులు మహిళా మణులు పాల్గొన్నారు.

# రాయపల్లిలో పారిశుద్ధ పనులను పరిశీలించిన ఎంపీడీవో కుమార్...






**అడ్డతీగల,పెన్ పవర్, నవంబర్ 25:** మంగళవారం అడ్డతీగల మండలం రాయపల్లి గ్రామంలో జరుగుచున్న పారిశుధ్య పనులను అడ్డతీగల ఎంపీడీవో కుమార్ పర్యవేక్షించారు . ఆ గ్రామంలో ఉన్న కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ ను ప్రతి ఇంటిని సందర్శించి తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరించి, ప్రతిరోజూ ఇంటింటికి చెత్త సేకరించు ట్రై సైకిల్ యందు వేయవలసినదిగా ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా సి ఆర్ పి కి ఆదేశాలు జారీ చేశారు . అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిం చారు. సదరు షెడ్డు గతంలో వర్షాల కారణంగా చెట్టు కొమ్మ పడి పాడైంది, దాన్ని మరమ్మత్తుల కొరకు 1.50 లక్షలు రాయపల్లి గ్రామ పంచాయతీ 15 వ ఆర్థిక సంఘం నిధులతో పనిని చేపట్టి 15 రోజులలో పూర్తి చేస్తామనిసంబంధిత కార్యదర్శి తెలిపారు .

# ప్రకృతి సేద్యానికే భవిష్యత్తు-రైతన్నకు కొత్త ఆశల దీపం వెలిగించిన ఎమ్మెల్యే బండారు





**కొత్తపేట, పెన్ పవర్ ,నవంబరు25:**కొత్తపేట మండలం బిళ్లకుర్రు శివారు కముజువారిపాలెంలో మంగళవారం నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు.రైతుల ఇళ్లకు వెళ్లి కరపత్రాలు అందజేసి ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి సాయం, పథకాలపై అవగాహన కల్పించారు.

అన్నదాతలకు అండగా నిలవడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పంచ సూత్రాలతో,నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు ముందుకు సాగుతోందని తెలిపారు.అధిక రసాయన ఎరువులు,పురుగుమందుల వినియోగం ఆరోగ్యానికి హానికరమని,క్యాన్సర్ వంటి వ్యాధులకు దారి తీస్తుందని గుర్తించారు.భావితరాల ఆరోగ్యం కోసం ప్రకృతి,సేంద్రీయ సేద్యాన్ని ప్రోత్సహించే సమయం వచ్చిందన్నారు.సరైన పంటలు,సరైన సమయపాలనతో గిట్టుబాటు ధరలు సాధ్యమవుతాయని చెప్పారు. అగ్రిటెక్ వినియోగంతో వ్యవసాయం సాంకేతికంగా అభివృద్ధి చెందుతోందని, డ్రోన్ల ద్వారా పిచికారీ చేయడం వల్ల సమయం,ఖర్చు ఆదా అవుతుందని పేర్కొన్నారు.

అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకాల ద్వారా రెండు విడతల్లో రైతులకు రూ.14 వేల చొప్పున అందజేశామని,గత ప్రభుత్వం రూ.13,500కి పరిమితం చేసి మోసం చేసిందని విమర్శించారు.రైతు ఉత్పత్తిదారుల సంఘాలు,మహిళా రైతులకు 35% సబ్సిడీపై అనుబంధ పరిశ్రమలు ప్రారంభించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తోందని వెల్లడించారు. కొబ్బరికి 20, అరటికి 10 రకాల పరిశ్రమలు, డైరీలు ప్రారంభించవచ్చని సూచించారు.త్వరలోనే రావులపాలెంలో పరిశ్రమలపై అవగాహన కల్పించే ఆఫీసు ప్రారంభించనున్నట్లు తెలిపారు.యూరియా బదులుగా ద్రవ జీవామృతం వాడితే ఖర్చు తగ్గి వృద్ధి చెందుతుందన్నారు.రైతులు పెట్టుబడి తగ్గించి లాభాలు పెంచే దిశగా ఆలోచించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# పిల్లల ఆరోగ్య అభివృద్ధిపై ఆశా వర్కర్లకు అంగన్వాడీ టీచర్లకు అవగాహన



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 25:**మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఏవికే చైతన్య అంగన్వాడీ సెంటర్ లలో ఉన్న పిల్లల పెరుగుదల మరియు ఆరోగ్యాభివృద్ధిగురించివైద్యారోగ్యశాఖ సిబ్బంది మరియుఐసిడిఎస్అంగన్వాడిసిబ్బంది కి సంయుక్త అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ.వి.కే చైతన్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం అంగన్వాడి సెంటర్ల లో ఉన్న ప్రతి బిడ్డను వైద్యాధికారి పరీక్షించి వయసుకు తగ్గ ఎత్తు, బరువు, హిమోగ్లోబిన్ స్థాయి పరీక్షించి మరి ఇంకా ఏదైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా అని సమగ్రంగా పరీక్షించి అవసరమైన పిల్లలకు తగిన వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం. భారతి , ఎంపీహెచ్ ఓ వైయస్ రాయుడు, పిహెచ్ ఎన్. ఆదిలక్ష్మి, సూపర్వైజర్ కె. సుధాకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కే. పెద్ద లక్ష్మి వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు అంగన్వాడీ ఆశ్షా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి




**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 25:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత నిస్తూ పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను

సీతానగరంమండలంలోని సింగవరం గ్రామంలో పలు కుటుంబాలకు మంగళవారం తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యదర్శి రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి చేతుల మీదుగా సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు సింగవరం గ్రామంలో పలువురికి 142,414 విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు వరమన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమం అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ముద్రమైన అంశం ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం ముఖ్యమని ఆరోగ్య సేవలు అందించడంలో కేటాయించిన నిధులు సానుకూలంగా వినియోగిస్తున్నాం అని కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యమై ప్రథమ ప్రాధాన్యతగా ఉందని అన్నారు. ఆరోగ్య సంరక్షణ కోసం ఎప్పటికప్పుడు సహాయ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. చెక్కులను అందుకున్న ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వ కార్యక్రమాలను అందరికీ చేరవేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనని అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగన చిన పోసియ్య, టిడిపి సీనియర్ నాయకుడు గద్దె వెంకటకృష్ణ చౌదరి, వలవల రాజా, గద్దే శీను, గద్దే నాని, టిడిపి మండల అధ్యక్షుడు గెద్దం తిమ్మారావు,సొసైటీ చైర్మన్ కాండ్రు శేఖర్, ఇందుగుమెల్లి సతీష్, తమ్మిశెట్టి ప్రశన్న కూమార్, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# అభివృద్ధిని కూల్చడం అభివృద్ధి కాదు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 25:**గత ప్రభుత్వం హయాం లో మాది మాది ఎంపీ భరత్ సహకారంతో నగరంలో పుష్కర్ ఘాట్, దేవి చౌక్, హాపీ స్ట్రీట్ వంటి ప్రజా సౌకర్యాలను తొలగించే యత్నాలు సరికాదని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకులు,

అత్తిలి రాజు అన్నారు. కంబాల చెరువు దండి మార్చ్ పార్కును నిర్వహణ లేకుండా కార్పొరేషన్ నిర్లక్ష్యానికి గురి చేస్తుందని విమర్శించారు. ప్రజా వేదిక కూల్చిన తప్పుకే జగన్ అధికారం నుండి కూలిపోయాడని, ప్రజల పన్నుల సొమ్ముతో నిర్మించినది ప్రజలకే చెందుతుందన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రతీసారి గత ప్రభుత్వ ఆనవాళ్లన్నీ చెరిపేయాలనే ధోరణి కొనసాగడం మంచి పద్ధతి కాదన్నారు.

ప్రజ, నగర అభివృద్ధి ఎప్పుడు సాధ్యం అవుతుందని, ఇప్పటికే రాజమండ్రి అభివృద్ధిలో రాష్ట్రంలోని పలు నగ రాలతో పోల్చుకుంటే సుమారు 30 సంవత్సరాలు పాటు వెనకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిలో ప్రతీకార చర్యలు కాదని,ప్రజాస్వామ్య పరిపాలన ముందుకు తీసుకువెళ్తుందని


నాయకులు, ప్రజాప్రతినిధులు గుర్తించాలని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకులు,అత్తిలి రాజు హితవు పలికారు.

# గోవులను తరలిస్తున్న లారీ పట్టివేత




**జీలుగుమిల్లి, పెన్ పవర్, నవంబర్ 25:** అక్రమంగా గోవులను తరలిస్తున్న లారీపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వి క్రాంతి కుమార్ తెలిపారు. మంగళవారం జీలుగుమిల్లిలో జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలు చేస్తుండగా గుర్తించినట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పలాస నుండి హైదరాబాదుకు సుమారు 70 గోవులను తరలిస్తున్నట్లు తెలిపారు. గోవులను హనుమాన్ జంక్షన్ లో ఉన్న గోశాలకు తరలించినట్లు తెలిపారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం వారోత్సవాలు...



**అడ్డతీగల,పెన్ పవర్ నవంబర్, 25 :** మంగళవారంఅడ్డతీగల మండలంలో రైతన్న మీకోసం వారోత్సవాలలో భాగంగా, అడ్డతీగల మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో గల గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అడ్డతీగల సహాయ వ్యవసాయ సంచాలకులు సావిత్రి మరియు వ్యవసాయ అధికారి సిహె.చ్ శివ శ్రీనివాస్ వీరవరం పంచాయతీ పరిధిలోని మాకరం గ్రామంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకుల వారు మాట్లాడుతూ, పంటల మార్పిడి విధానం ద్వారా అన్ని రకాల పంటలను పండించడం ద్వారా రైతులు అధిక నికర ఆదాయం సంపాదించవచ్చని సూచించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబించడం ద్వారా సాగు ఖర్చును తగ్గించుకుని, నాణ్యమైన ఆహార ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, మరియు రైతులు పాల్గొన్నారు. అనంతరం చిన్న వడిసకరా,రావి గూడెం, తుంగమడుగుల గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు పాల్గొన్నారు.

# ఏడువారాల వెంకన్న సన్నిధిలో భక్తి సందడి -అయ్యప్ప భక్తుల తండాలు





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్25:**కోనసీమ తిరుమల వాడపల్లి, మంగళవారం పవిత్ర వాతావరణంలో ఏడువారాల వెంకటేశ్వర స్వామి సన్నిధి భక్తులతో కిక్కిరిసిపోయింది. తెల్లవారుజామునే అయ్యప్ప స్వామి మాలలు ధరించిన వందలాది మంది భక్తులు నినాదాలతో ఆలయ ప్రాంగణానికి చేరుకుని స్వామివారి నిలువెత్తు దర్శనం పొందారు. ప్రత్యేక దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తి యాగంలో నిమగ్నమయ్యారు. దర్శనానంతరం ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజును మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ అభివృద్ధిపై అభినందనలు తెలిపారు.సంప్రదాయం ప్రకారం భక్తులు ఆలయ మాడ వీధుల్లో ఏడు ప్రదక్షిణాలు చేయడంతో ప్రాంతమంతా శ్రీవారి నినాదాలతో మార్మోగింది. కుటుంబ సమేతంగా, ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పార్కింగ్ ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, భక్తుల క్యూలైన్ల నిర్వహణకు స్వచ్ఛంద సేవకులు, దేవస్థానం సిబ్బంది కృషి చేశారు.

వేకువజామున సుప్రభాత సేవతో శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. అనంతరం వసంత మండపంలో అర్చకుల ఆధ్వర్యంలో అష్టోత్తర శతనామార్చన, కల్యాణ మహోత్సవ పూజలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. అర్చకులు స్వామివారి అనుగ్రహ ఫలితంగా ఆరోగ్యం, ఐశ్వర్యం, సద్బుద్ధి కలుగుతాయని భక్తులకు ఆశీర్వచనాలు అందించారు.

భక్తుల రద్దీ పెరుగుతుండడంతో ఆలయ అధికారులు అదనపు సిబ్బందిని నియమించి, క్యూలైన్ మార్గాలను విస్తరించారు. పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక ప్రవేశ ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నప్రసాదాలు, వైద్య శిబిరం, సహాయ కేంద్రాలు అందుబాటులో ఉంచారు.కార్తీక మాసం ముగింపు వరకు భక్తుల రద్దీ కొనసాగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులు భక్తి, సేవ, శ్రద్ధతో స్వామివారి దివ్య కటాక్షం కోరుకుంటూ సందడిగా దర్శనాలు కొనసాగిస్తున్నారు.



# సుబ్రహ్మణ్య స్వామికి వెండి సర్ప ఆభరణము సమర్పణ..



**కోరుకొండ, పెన్ పవర్ నవంబర్ 25 :** హైదరాబాద్ వాస్తవ్యులు మాటూరి చంద్రశేఖర్ – లక్ష్మీ తులసి దంపతులు మరియు వారి కుమార్తె అభిరిషిక కోరుకొండ శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నూతన ఆలయంలోని స్వామివారి కి వెండితో సర్ప ఆభరణము (సుమారుగా 600 గ్రా.) చేయించి ఉన్నారు. దానిని కమిటీ వారిద్వారా ఆలయమునకు సమర్పించారు.

శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కరుణా, కృపాకటాక్ష్యాలు ఎల్లవేళలా ఆ కుటుంబసభ్యులకు ఉండాలని కోరుకొంటున్నాము అని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉల్లి బుజ్జి బాబు, నీరుకొండ బాబ్జి, ఉల్లి కాశీ, అడపా రాజేష్, కటకం సత్యనారాయణ, కోలా వీరేష్, మునిని శ్రీను,లక్ష్మీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్





**రంపచోడవరం, పెన్ పవర్, నవంబర్ 25:**ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ గురుకులాలు, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సంబంధిత అధికారులను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్ ఆదేశించారు.మంగళవారం స్థానిక బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన ప్రాజెక్ట్ అధికారి, విద్యార్థుల ఆహార నాణ్యత, మెనూ అమలు, పారిశుధ్య పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రతిరోజూ వేడి వేడి ఆహార పదార్థాలు అందజేయాలని, మెనూను కచ్చితంగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.వెండర్లు అందజేస్తున్న నిత్యావసర సరుకులు, గుడ్లు, పాలు, కోడి మాంసం నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించిన స్మరణ్ రాజ్, విద్యార్థులకు అందిస్తున్న వంటకాలను స్వయంగా రుచి చూశారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకుని తగిన సూచనలు చేశారు. ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్ ప్రకారం పాఠాలు బోధించాలని, విద్యార్థులకు రోజుకు ఒకటికి రెండుసార్లు అర్థమయ్యే విధంగా బోధన నిర్వహించాలని ఆదేశించారు. వంటశాల, స్టోర్‌రూమ్‌ను కూడా పరిశీలించిన ప్రాజెక్ట్ అధికారి, పాఠశాల ప్రాంగణంలో నియమితంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.తరువాత విద్యార్థులతో కలిసి భోజన కార్యక్రమంలో పాల్గొని ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిత్య విద్యావిజ్ఞానీ డాక్టర్ రామారెడ్డి



- వయసు 73 బి విభిన్న కోర్సులు 73
- అన్ని చదివినవే, గౌరవ డిగ్రీలు కాదు
- మీడియా సమావేశంలో జ్ఞాన సమపార్జన కోసమే కోర్సులు చేస్తున్నా : రామారెడ్డి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 25** వృత్తిపరంగా మానసిక డాక్టర్ గా రోజంతా క్షణం తీరిక లేనప్పటికీ, ప్రవృత్తి పరంగా జ్ఞాన సమపార్జన కోసం దేశంలో ఉన్న విభిన్న విద్యా కోర్సులను చదవడం తనకు ఇష్టమైన వ్యాపకమని ప్రముఖ మానసిక డాక్టర్ కర్రి రామారెడ్డి అన్నారు.

నగరంలో ఆ మాటకొస్తే దేశంలో ఏ వ్యక్తి చదవని విధంగా ఆయన విద్య కిరీటంలో ఇంతవరకు 72 విద్యా కోర్సులు కలిగి ఉన్నాయి. కాగా ప్రస్తుతం ఆయన వయసు 73 సంవత్సరాలు, తాజాగా 73వ విద్యా కోర్సు (ఎన్పీటిఇఎల్ ) మరొకటి వచ్చి చేరింది. ఈ సందర్భంగా స్థానిక మానస హాస్పిటల్ లో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను ఇంతవరకు వృత్తిపరమైన కోర్సులు, కామర్స్ ,ఆర్ట్ వంటి విభిన్న కోర్సుల్లో డిగ్రీ, పీజీ, డిప్లమా, సర్టిఫికెట్ కోర్సుల్లో 73 పట్టాలు సాధించినట్లు తెలిపారు. అయితే ఇవేమీ కూడా గౌరవపూర్వకంగా వచ్చినవి కాదని, అన్ని విద్యా కోర్సుల పట్ల ఆసక్తితో కష్టపడి చదివి ఉత్తమ ప్రతిభతో ఆయా ప్రతిష్టాత్మకమైన సంస్థల నుంచి సాధించినవేనని అన్నారు. ఈ సెమిస్టర్ జూలై నుంచి డిసెంబర్ 2025 లో 12 ఎంపీ టీ ఇ ఎల్ కోర్సులను అత్యుత్తమ ప్రతిభతో పూర్తి చేసినవేనని తెలిపారు. ఇవన్నీ కూడా స్థానిక రాజీవ్ గాంధీ కళాశాలలోని టి పిఎస్ ఆన్లైన్ సెంటర్ పరీక్షా కేంద్రంగా దేశంలోని ఐఐటి ల నుంచి సాధించినవేనన్నారు. తాను జీవించినంత కాలం విద్యా జ్ఞానం కోసం ఇటువంటి విద్య కోర్సులు మరిన్ని చేస్తూనే ఉంటానన్నారు. నగరంలో తొలి మానసిక వైద్యుడిగా వృత్తిపరంగా నిత్యం రోగులతో గడుపుతూ, ప్రవృత్తి పరంగా 73 కోర్సులు చేయడం అభినందనీయమని, డాక్టర్ రామారెడ్డి 100 కోర్సులు పూర్తి చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పివియస్ కృష్ణారావు, డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొని డాక్టర్ రామారెడ్డిని అభినందించారు.

# పోషణ,ఆరోగ్యం,విద్య ప్రభుత్వ ధ్యేయం.





**కిర్లంపూడి, పెన్ పవర్,నవంబర్ 25:** పోషణ, ఆరోగ్యం, విద్యా ప్రభుత్వ ధ్యేయమని ప్రత్తిపాడు సిడిపిఓ పద్మావతి అన్నారు. మండల కేంద్రమైన కిర్లంపూడి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సీడీపీఓ ఎం.పూర్ణిమ అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి కో లోకేటెడ్ పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమానికి సిడిపిఓ పద్మావతి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో జగ్గంపేట ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న కిర్లంపూడి మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. అన్ని పాఠశాలల్లో అదనపు తరగతి గదులు ఉన్న చోటకు అంగన్వాడీ కేంద్రాన్ని షిఫ్ట్ చేయడం వలన . అంగన్వాడీ కేంద్రం లో ఉన్న పిల్లలు 5 సం. లు నిండిన తరవాత 1 వ తరగతి లో విద్యకు పిల్లలు జాయిన్ చేయుట కు సులభంగా ఉంటుందన్నారు. పోషణ,ఆరోగ్యం, విద్య ఇవన్నీ ఒకే ఆవరణలో ఉంటాయన్నారు. కమిటీ క్షేత్ర స్థాయిలో అమలు భాద్యత కలిగి ఉంటుందని కమిటీలో మండల విద్య శాఖాధికారి చైర్మన్, సీడీపీఓ కో -చైర్మన్

సభ్యులు గా సూపరవైజర్ లు స్కూల్స్ ప్రధాన ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, పాఠశాల మేనేజ్మెట్ ఛైర్పర్సన్, స్వయం సహాయక సంఘం ప్రతినిధి, తల్లుల గ్రూప్ మెంబెర్ కమిటీ గా ఉంటారన్నారు.

నూతన విద్యావిధానం -2020 లో భాగంగా అంగన్వాడీ కేంద్రం లో విద్యాబ్యాసం మొదలు పెడతారన్నారు.

సొంత భవనం ఉన్న అంగన్వాడీ కేంద్రాలను స్కూల్ లో కీ షిఫ్ట్ చేయడం జరుగుతుందని,ప్రి-స్కూల్ పిల్లలు హాజరు తక్కువ ఉన్న కేంద్రం లో హాజరు పెరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోషణ వాటికలు పెంచడం.

తల్లి తండ్రులు, ఎస్ హెచ్ జి సభ్యులు, నాయకులు మొదలైన వారితో సమావేశాలు జరిపి కో -లొకేషన్ చేయడం వలన లాభాలు, లక్ష్యాలు వివరించడం, అంగన్వాడీ కేంద్రాలను స్కూల్ లో కీ మార్చడానికి ముందుగా తల్లులు దగ్గర నుండి లిఖిత పూర్వక గా వారి అభిప్రాయం సేకరించి పై అధికారులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంఇఓలు టీ. జోసెఫ్,ఎం చిన్నారావు, సూపరవైజర్ లు సునీత, బుసమ్మ, కరీమున్నిసా, మండలం లోని ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఏఎంసీ డైరెక్టర్ గుత్తుల సూర్యావతి

**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 25 :** అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుత్తుల సూర్యావతి అన్నారు. అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో మంగళవారం టీడీపీ నాయకులతో కలిసి సూర్యావతి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పీఎం కిసాన్..అన్నదాత సుఖీభవ రెండో విడత ఆర్థిక సహాయం విడుదల కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఆగస్టు నెల రెండో తేదీన మొదటి విడత కింద నిధులు జమ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ హామీని నెరవేరుస్తుందని, రాష్ట్రంలో డబ్బులు లేకపోయినా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంపుదల, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరిగిందన్నారు. యువ నాయకులు మంత్రి లోకేష్ నాయకత్వంలో నిరుద్యోగ యువత కోసం డీఎస్సీ నోటిఫికేషన్ తో సుమారుగా రూ.16 వేల ఉద్యోగాలను భర్తీ సక్రమంగా పూర్తి చేయడం జరిగిందని, ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం పథకం, ఆటో డ్రైవర్లకు, మత్స్యకారులకు, రైతులకు ఇలా రాష్ట్రంలో అందరికీ ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వంలో నెరవేస్తున్నామన్నారు. 2024లో ఎన్నికలకు ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 90 శాతం హామీలను పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 10 శాతం కూడా వీలైనంత తొందరలో పూర్తి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# అందరి సహకారంతోనే సంపూర్ణ పారిశుధ్యం సాధ్యం: డిప్యూటీ ఎంపీడీవో

**కరప, పెన్ పవర్, నవంబర్ 25:** పర్యావరణం, ప్రజల ఆరోగ్యంపై ప్లాస్టిక్ వినియోగం చూపే తీవ్ర ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కరప డిప్యూటీ ఎంపీడీవో సలాది శ్రీనివాసరావు గట్టిగా సూచించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో పౌరుల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ?మంగళవారం కరప మండలంలోని పాతర్లగడ్డ గ్రామంలో పర్యటించిన డిప్యూటీ ఎంపీడీవో సలాది శ్రీనివాసరావు, పారిశుధ్యం, ప్లాస్టిక్ నిషేధం అమలు తీరుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన గ్రామంలో తడి, పొడి చెత్త సేకరణ ప్రక్రియను పరిశీలించి, సంపూర్ణ పారిశుధ్యం ఆవశ్యకతపై స్థానిక ప్రజలను చైతన్య పరిచారు. ప్లాస్టిక్ నిషేధాన్ని కచ్చితంగా పాటించడం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచుకోవచ్చని తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం పంచాయతీ చేపడుతున్న కార్యక్రమాలకు గ్రామస్థులు పూర్తిగా సహకరించాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వరుణ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నియోజకవర్గం మార్పు తప్పదా

**రాజమండ్రి, నవంబర్ 25, పెన్ పవర్:** జనసేనకు చెందిన మంత్రి కందుల దుర్గేష్ ఈసారి నియోజకవర్గాన్ని మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆయన నిడదవోలు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ కందుల దుర్గేష్ సొంత ప్రదేశం రాజమండ్రి కావడంతో వచ్చే ఎన్నికల్లో కందుల దుర్గేష్ రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో ప్రస్తుతం టీడీపీ నుంచి సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఉన్నారు. ఆయన వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. గత ఎన్నికల సమయంలోనే ఇదే తనకు చివరి ఎన్నిక అని కూడా గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రకటించార. దీంతో వచ్చే ఎన్నికల్లో రాజమండ్రి రూరల్ నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించి, నిడదవోలు నియోజకవర్గాన్ని టీడీపీకి కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కందుల దుర్గేష్ పర్యాటక, సినిమా టోగ్రఫీ మంత్రిగా ఉన్న ప్పటికీ ఆయన ఎక్కువ సమయం రాజమండ్రి లోనే గడుపుతున్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం జనసేన నేతలు, క్యాడర్ తోనూ ఆయన టచ్ లో ఉండటం కూడా ఈ సందేహాలకు మరింత ఊతమిచ్చినట్లు కనిపిస్తుంది. సీనియర్లను క్రమంగా పక్కన పెడుతున్న టీడీపీ అధినాయకత్వం ఈసారి గోరంట్ల బుచ్చయ్య చౌదరికి కూడా టిక్కెట్ ఇవ్వకపోవచ్చు. ఆయన ఇప్పటికే ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో ఆయనకు నామినేటెడ్ పదవి ఇచ్చిపెద్దల సభకు పంపుతామని చెప్పి రాజమండ్రి రూరల్ నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయిస్తారని, అక్కడి నుంచి కందుల దుర్గేష్ పోటీ చేయడం ఖాయమని చెబుతున్నారు. టీడీపీకి స్ట్రాంగ్ హోల్డ్ గా ఉన్న... నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నిడదవోలు నియోజకవర్గం ఏర్పడింది. 2009, 2014 ఎన్నికల్లో అక్కడి నుంచి టీడీపీ అభ్యర్థి బూరుగుపల్లి శేషారావు గెలిచారు. అంటే ఇక్కడ టీడీపీ స్ట్రాంగ్ గా ఉంది. నిడదవోలు టీడీపీ క్యాడర్ నుంచి కూడా వత్తిడి తీవ్రంగా వస్తుంది. అందుకే నిడదవోలను వచ్చే ఎన్నికల్లో టీడీపీ తీసుకుని, రాజమండ్రి రూరల్ నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అందుకే మంత్రి గా ఉన్న కందుల దుర్గేష్ ఎక్కువగా ఇక్కడే పర్యటిస్తూ క్యాడర్ కు తాను వచ్చేస్తున్నానంటూ సంకేతాలను ఇస్తున్నారట. మొత్తం మీద ఎక్సేంజ్ మేళాలో రెండు సీట్లను పరస్పరం రెండు పార్టీలు మార్పిడి చేసుకుంటాయన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది.

# కట్టుతప్పుతున్న ఎమ్మెల్యేలు

**విజయవాడ, నవంబర్ 25, పెన్ పవర్:** 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ), జనసేన, బీజేపీ కూటమి 164 సీట్లతో అధికారంలోకి వచ్చింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) కేవలం 11 సీట్లతో ప్రతిపక్షంగా మిగిలింది. ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని జగన్ అసెంబ్లీకి రావడం మానేశారు. ఈ "బలహీన ప్రతిపక్షం" కూటమి ప్రభుత్వానికి "సమస్యగా" మారిన సూచనలు కనిపిస్తున్నాయి. తమకు "ఎదురు లేదని" ఎమ్మెల్యేలు కట్టుతప్పుతున్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోవడం రాష్ట్ర రాజకీయాలను పూర్తిగా మార్చేసింది. అవినీతి ఆరోపణలు, పాలనలో ఘోరాలు, రైతులు, మహిళలు, యువతలో అసంతృప్తి కారణంగా వైసీపీ ఘోరంగా ఓడిపోయింది. వైసీపీకి ప్రతిపక్ష హోదాకు అవకాశం లేకపోవడం వల్ల.. అసెంబ్లీ రూల్స్ ప్రకారం 10% సీట్లు అవసరం అయినా రాకపోవడం వల్ల "సైలెంట్ ఓపోజిషన్" స్థితిని సృష్టించింది. ప్రతిపక్ష బలహీనత ప్రభుత్వానికి "ఫ్రీ పాస్" ఇస్తోంది. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ రాకపోవడం, హౌస్ కమిటీల్లో ఉండకపోవ ఫలితంగా, ప్రభుత్వ నిర్ణయాలపై రాజ్యాంగ వేదికపై ప్రశ్నించడం తగ్గిపోయింది."సరైన ప్రతిపక్షం లేకపోవడం" కూటమి ప్రభుత్వానికి రెండు వైపులా సమస్యలు సృష్టిస్తోంది. ఎదురు లేకపోవడం వల్ల ప్రభుత్వం సులభంగా రీఫార్మ్స్ అమలు చేస్తోంది. జనసేన, బీజేపీలు కూటమి భాగస్వాములు కావడం వల్ల అంతర్గత విమర్శలు తక్కువ. కానీ ప్రతిపక్షం లేకపోవడం "అకౌంటబిలిటీ"ను తగ్గిస్తుంది. వైసీపీ అసెంబ్లీకి రాకపోవడం పార్లమెంటరీ డెమాక్రసీకి దెబ్బ అనుకోవచ్చు. బలమైన ప్రతిపక్షం లేకపోవడం ప్రభుత్వాన్ని "అబ్యూజ్ ఆఫ్ పవర్"కు ప్రేరేపిస్తుంది. ఇప్పుడు అదే జరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష బలహీనత వల్ల కొంతమంది ఎమ్మెల్యేలు "కట్టుతప్పుతున్నారన్న"ఆరోపణలుపెరిగాయి. ఎదురు లేకపోవడం వల్ల "చెక్స్ అండ్ బాలెన్సెస్" లేకపోవడం అనైతికతకు దారి తీస్తుంది. ప్రతిపక్షం లేకపోవడం వల్ల ఎమ్మెల్యేలు "సెల్ఫ్-సర్వింగ్" మోడ్‌లోకి వెళ్లారు.అందుకే ఎమ్మెల్యేలపై ఆరోపణలు వస్తున్నాయి. టీడీపీతో పాటు జనసేన పార్టీ ఎమ్మెల్యేలు కూడా కొంత మంది ప్రత్యేకంగా దందాలు చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. స్వయంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేల తీరుపై హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయితే వారిలో ఎంత మంది పట్టించుకుంటున్నారో లేదో స్పష్టత లేదు. ఎమ్మెల్యేల వల్ల ప్రభుత్వానికి ఎంతో ఇబ్బంది ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.ప్రతిపక్షం లేకపోవడం వల్ల "ఇన్‌ఫైటింగ్" పెరిగే అవకాశం కనిపిస్తోంది. టీడీపీ-జనసేన మధ్య ఇలాంటివి తరచూ కనిపిస్తున్నాయి. ప్రభుత్వంలో ఉన్నప్పుడు వివిధ అంశాలపై వేర్వేరు అభిప్రాయాలు సహజమే కానీ.. అవి ప్రతిపక్షం లేకపోవడం వల్ల రావడం సమస్యలు సృష్టిస్తుంది. ప్రతిపక్షం లేకపోవడం వల్ల అకౌంటబిలిటీని తగ్గించి, అనైతిక ప్రవర్తనలకు దారి తీస్తోంది. ఎమ్మెల్యేలు "ఎదురు లేదని" లాభపడుతున్నారనే ఆరోపణలు నిజమవుతున్నాయి. ఇది లాంగ్-టర్మ్‌లో ప్రభుత్వానికి బూమరాంగ్ అవుతుంది. అందుకే కూటమి ప్రభుత్వం జాగ్రత్త పడాల్సిన అవసరం కనిపిస్తోంది.

# ఏపీలో మ్యాజిక్ డ్రెయిన్స్

**ఏలూరు, నవంబర్ 25, పెన్ పవర్:** పల్లెల్లో మురుగునీటి వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 106 గ్రామ పంచాయతీలలో మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నారు. తొలివిడతగా 59 కిలోమీటర్ల మేరకు ఈ మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం జరగనుంది. తక్కువ ఖర్చు, దుర్వాసన లేకపోవటం, మెరుగైన నిర్వహణ వంటి కారణాలతో ప్రభుత్వం సిమెంట్ డ్రెయిన్ల బదులుగా మ్యాజిక్ డ్రెయిన్ల వైపు మొగ్గు చూపుతోంది. ఏపీలో ఇప్పటికే కొన్నిచోట్ల వీటి నిర్మాణం జరిగింది. అక్కడ మంచి ఫలితాలు వస్తూ ఉండటంతో మరికొన్ని చోట్ల నిర్మించనున్నారు.పల్లెలలో పారిశుధ్య నిర్వహణ, పరిశుభ్ర వాతావరణం ఏర్పాటు చేసే దిశగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా రాష్ట్రంలోని 106 గ్రామ పంచాయతీలల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టనుంది. గ్రామీణాభివృద్ధి శాక చీఫ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ గోపీచంద్ ఈ విషయాన్ని వెల్లడించారు. 106 గ్రామపంచాయతీల పరిధిలో 59 కిలోమీటర్ల మేరకు మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామాలలో మురుగునీటి వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వం.. అందులో భాగంగానే మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టనుంది. పైలెట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే మ్యాజిక్ డ్రెయిన్లు ఏర్పాటు చేశారు. ఇవి సత్ఫలితాలు ఇస్తూ ఉండటంతో 106 గ్రామపంచాయతీలలో వీటిని నిర్మించాలని భావిస్తున్నారు. తొలి విడతగా 59 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు. మూడు నెలల తర్వాత మ్యాజిక్ డ్రెయిన్లను పూర్తిస్థాయిలో అమలు చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు భావిస్తున్నారు.మరోవైపు మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మురుగునీటి సమస్యలకు.. తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుందని అధికారులు చెప్తున్నారు. అలాగే దుర్వాసన, దోమలు, కాలుష్యం వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చని భావిస్తున్నారు. ఇక ఆర్థికంగానూ ఇది మంచి పరిష్కారం కానుంది. ఒక కిలోమీటర్ మేరకు సిమెంట్ డ్రెయిన్ నిర్మించాలనే సుమారుగా రూ. 50 లక్షలు ఖర్చు అయితే.. ఈ మ్యాజిక్ డ్రెయిన్లు అయితే రూ.7.5 లక్షలకే పూర్తవుతుందని అధికారులు చెప్తున్నారు. అలాగే మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి తక్కువ స్థలం సరిపోతుంది. మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వచ్చే అవకాశం ఉండదు.మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణం కోసం తొలుత 2 అడుగుల లోతు, అరమీటర్ వెడల్పు ఉండేలా ఓ కాలువను తవ్వుతారు. అందులో తొలుత అడుగు మేర కొండరాయితో నింపుతారు. దాని పైపొరలో గులకరాళ్లు 8 అంగుళాల మేర నింపుతారు. దాని మీద కంకర రాళు 4 అంగుళాల మేరపరుస్తారు. చివరిగా గండ్ర ఇసుక పోస్తారు. ఇలా మూడు పొరలతో ఈ మ్యాజిక్ డ్రెయిన్ నిర్మిస్తారు. డ్రెయిన్ మధ్యలో 50 మీటర్లకు ఓసారి ఇంకుడు గుంత ఏర్పాటు చేస్తారు. దీంతో మురుగునీరు నేలలోకి ఇంకుతుంది, అలాగే భూగర్భ జల స్థాయిలను మెరుగుపరుస్తుంది. వీటితో పాటుగా భారీ వర్షాల సమయంలో నీరు నిలిచిపోకుండా ఉంటుందని అధికారులు చెప్తున్నారు.

# దూరం.. దూరం అంటూనే .. దగ్గరవుతున్న విజయసాయి

**విజయవాడ, నవంబర్ 25, పెన్ పవర్:**
రాజకీయాలకు గుడ్‌బై..ఇక నుంచి వ్యవసాయం చేసుకుంటానని చెప్పిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి..రూట్ మార్చినట్లు కనిపిస్తోంది. పాలిటిక్స్‌కు గుడ్‌బై చెప్పి ఏడాది కాకముందే ఎప్పుడూ ఏదో ఒక స్టేట్‌మెంట్ ఇస్తూ..ఆసక్తికర ట్వీట్స్ చేస్తూ పొలిటికల్ హాట్ టాపిక్‌గా కొనసాగుతున్నారు. ఇప్పుడేమో ఏ పార్టీలో చేరే ఆలోచన లేదంటారు. మరోసారి అవసరమైతే కొత్త పార్టీ పెడతా అంటారు. తన అవసరం ఉందనుకుంటే రాజకీయాల్లోకి వస్తానంటారు.అసలు ఈ పొంతన లేని స్టేట్‌మెంట్స్ ఎందుకన్న చర్చ జరుగుతోంది. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో విజయసాయిరెడ్డి పాల్గొన్నారు. ఎప్పటిలాగే..జగన్ కోటరీ అంటూ డైలాగులు పేల్చారు. పవన్‌ను పొగిడేందుకు ప్రయత్నించారు. తనకు ఆయనతో 20 ఏళ్ల స్నేహం ఉందని గుర్తు చేసుకున్నారు. ఆయనను తాను ఎప్పుడూ ఒక్క మాట కూడా అనలేదని.. భవిష్యత్‌లో కూడా అననని చెప్పారు. కానీ గతంలో పవన్‌ను పావలా అని.. విమర్శించిన విషయాన్ని ఆయన మార్చిపోయారంటూ సోషల్ మీడియాలో మీమ్స్ వస్తున్నాయ్.ఎప్పటికప్పుడు సమ్‌థింగ్ డిఫరెంట్ అన్నట్లుగా కామెంట్స్ చేస్తూ వస్తున్నారు విజయసాయిరెడ్డి. మొన్నటివరకు రాజకీయాలకు దూరంగా ఉన్నట్లుగా..పబ్లిక్ వాయిస్‌గా ట్వీట్స్ చేస్తూ చర్చకు దారితీశారు. ఇప్పుడేమో తన అవసరమైతే మళ్లీ పాలిటిక్స్‌లోకి వస్తానంటున్నారు. ఆయన అవసరం పబ్లిక్‌కు ఉందా? లేక ఆయనకే రాజకీయాలు తప్పనిసరిగా మారాయా అన్నది ఇక్కడ పాయింట్. విజయసాయిరెడ్డి అవసరం వైసీపీకి ఉండొచ్చు. ఎందుకంటే గతంలో ఆ పార్టీలో నెంబర్.2గా పనిచేశారు. తెరవెనుక రాజకీయాలు చక్కబెట్టడంలో జగన్‌కు సాయిరెడ్డి బ్యాక్ బోన్ లాంటి వాడని చెప్తుంటారు. అలాంటి విజయసాయిరెడ్డి వైసీపీని వీడినప్పటి నుంచి జగన్ కోటరీని టార్గెట్ చేస్తున్నారు.కోటరీ వల్లే తాను జగన్‌కు దూరమయ్యాను..జగన్‌ను మిస్ అవుతున్నాను అన్నట్లుగా మాట్లాడుతున్నారు విజయసాయిరెడ్డి. తన విషయంలో జగన్ కోటరీ ఆయనను పూర్తిగా డైవర్ట్ చేస్తోందని..అలాంటి వారి మాటలు వినరాదని, అన్నీ ఆలోచించాలని జగన్‌కు సూచించారు. అంటే జగన్ మంచిని కోరుకుంటున్నాను అన్నట్లుగా చెప్పుకొచ్చారు విజయసాయిరెడ్డి.విజయసాయిరెడ్డి మాజీ ఎంపీ మాత్రమే కాదు..మాజీ వైసీపీ నేత, జగన్‌కు అత్యంత సన్నిహితుడు కూడా. ఆయన ఏం మాట్లాడినా పొలిటికల్ యాంగిల్ వెతకడం, దాన్ని హైలెట్ చేయడం కామన్. ఈ నేపథ్యంలోనే లేటెస్ట్‌గా విజయసాయిరెడ్డి చేసిన కామెంట్స్ పొలిటికల్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి. సాయిరెడ్డి



మనసు వైసీపీ వైపు లాగుతుందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదో ఒక ఫైన్ మార్నింగ్ విజయసాయిరెడ్డి వైసీపీలో చేరిక ప్రకటన రావొచ్చన్న ఊహాగానాలు ఉండే ఉన్నాయి. కూటమి అధికారంలోకి వచ్చి 18 నెలలు కావొస్తోంది. వైసీపీ అధినేత జగన్ పార్టీ బలోపేతం కోసం నియోజకవర్గాల్లో పార్టీ వ్యవహారాలను చక్కబెడుతూ వస్తున్నారు. పార్టీకి దూరమైన నేతలను దగ్గర చేసే ప్రయత్నాల్లో పడ్డారు.మొన్నా మధ్య పార్టీని విడిచి వెళ్లిపోయిన నేతలు తిరిగి పార్టీలోకి రావొచ్చు..నో అబ్జక్షన్స్ అంటూ వైసీపీ ఇంటర్నల్ మీటింగ్‌లో ఓపెన్ ఆఫర్ ఇచ్చారు జగన్. ఈ క్రమంలోనే విజయసాయిరెడ్డి తిరిగి వైసీపీ గూటికి చేరతారని పెద్దఎత్తున ప్రచారం కూడా నడిచింది. అయితే జగన్ నుంచే పిలుపు రావాలని విజయసాయిరెడ్డి ఎదురుచూస్తున్నట్లు ఇన్ సైడ్ టాక్. ఇది ఎంతవరకు నిజమో తెలియదు కానీ..వ్యవసాయం చేసుకుంటానని చెప్పి..విజయసాయిరెడ్డి తరచూ రాజకీయాలు..పొలిటికల్ రీఎంట్రీపై మాట్లాడుతుండటం మాత్రం ఆయనలో ఉన్న పొలిటికల్ ఇంట్రెస్ట్‌ను స్పష్టం చేస్తోంది. రాబోయే రోజుల్లో విజయసాయిరెడ్డి రాజకీయ అడుగులు ఎటువైపు పడతాయో చూడాలి.

సైరా నరసింహారెడ్డి సంగతేంటీ
ఇక.. పొట్టి శ్రీరాములు, ఎన్టీఆర్, అన్నమయ్య, అల్లూరి సీతారామరాజు, రాజశేఖర్ రెడ్డి పేరుతో జిల్లాలు ఉన్నాయని.. సైరా నరసింహారెడ్డి పేరును కర్నూలు జిల్లాకు పెట్టాలని ఆయన సూచించారు. అలా చేస్తే ఒక స్వాతంత్ర్య సమరయోధుడిని గౌరవించినట్టు అవుతుందన్నారు. శ్రీకాకుళంలో రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి మొత్తం నేనే భరిస్తాను అని చెప్పారు. చాలామంది నాపై చాలా సెటైర్లు వేస్తున్నారన్న విజయసాయిరెడ్డి.. ఎవరెన్ని అనుకున్నా నేను ప్రస్తుతం రైతును మాత్రమే అని తేల్చి చెప్పారు. చాలా ఒత్తిళ్లు వచ్చాయి. ప్రస్తుతానికి రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన లేదు. ఇతర పార్టీల్లోనూ చేరే ఉద్దేశమూ లేదు. విపరీతమైన ఒత్తిడి వచ్చినా నేను ఎవరికీ లొంగలేదు. జగన్ చుట్టూ ఉన్న కోటరీ ఆయన్ని డైవర్ట్ చేస్తోంది. అందుకే నేను రాజకీయాలకు దూరంగా ఉంటున్నా. నిబద్ధత లేని వారి మాటలు వినొద్దని జగన్ కు నా సూచన. నాకు ఏ పార్టీ నుంచి కూడా పిలుపు రాలేదు. ప్రస్తుతానికి నేను రైతును మాత్రమే. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో 20 ఏళ్ల స్నేహం ఉంది. ఆయనను ఒక్క మాట కూడా అనలేదు" అని హాట్ కామెంట్స్ చేశారు విజయసాయిరెడ్డి.

# జగన్ కు దగ్గరవుతున్న జేసీ ఫ్యామిలీ..


**అనంతపురం, నవంబర్ 25,పెన్ పవర్:**
అనంతపురం మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి కుమారుడు జేసీ పవన్ రెడ్డి వైసీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. జేసీ దివాకర్ రెడ్డి ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆయన వారసుడిగా మొన్నటి ఎన్నికల్లో రాజకీయాల్లో రావాలని భావిస్తే టీడీపీ టిక్కెట్ కేటాయించలేదు. ఒక కుటుంబంలో ఒకరికే టిక్కెట్ అన్న సూత్రంతో జేసీ పవన్ రెడ్డికి టిక్కెట్ ఇవ్వని టీడీపీ నాయకత్వం జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడు అస్మిత్ రెడ్డికి తాడిపత్రి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చింది. అయితే వచ్చే ఎన్నికల్లోనూ ఒకే కుటుంబానికి ఒకే టిక్కెట్ అనేది టీడీపీ అనుసరిస్తే తాడిపత్రి మాత్రమే జేసీ కుటుంబానికి దక్కుతుంది. అనంతపురం పార్లమెంటు మళ్లీ కూడా దక్కదు. . అందుకే జేసీ పవన్ రెడ్డి వైసీపీకి దగ్గరవుతున్నారని తెలిసింది. అనంతపురం పార్లమెంటు నియోజకవర్గంపై ఇప్పటికీ జేసీ కుటుంబానికి పట్టు ఉంది. అయితే తన తండ్రి సోదరుడు కుమారుడు టీడీపీలో ఉండటం, తాను వైసీపీ లోకి వెళితే ఏ మేరకు కలసి వస్తుందన్న దానిపై ఇంకా తర్జన భర్జన పడుతున్నారని తెలిసింది. జేసీ పవన్ రెడ్డికి ఒక "మెగా" కాంట్రాక్టరు సన్నిహితుడు కావడంతో ఆయన ద్వారా వైసీపీ టిక్కెట్ ను పొందేందుకు ప్రయత్నిస్తున్నారన్న ప్రచారం జరుగుతుంది. నిజానికి మరొకరి సిఫార్సు పవన్ రెడ్డికి పనిలేదు. వైసీపీ అధినేత జగన్ తో సత్సంబంధాలున్నాయి. ఇద్దరూ మంచిమిత్రులేనని అందరూ చెబుతారు. ఎన్నో ఏళ్ల నుంచి వీరి మధ్య మంచి రిలేషన్ నడుస్తుంది. ఇంకా చర్చల దశలోనే... అందుకే వచ్చే ఎన్నికలకు ముందే పవన్ రెడ్డి వైసీపీలో చేరే అవకాశముందని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. టీడీపీలో ఉంటే తమలో ఒక్కరికి మాత్రమే టిక్కెట్



దక్కుతుందని, అందుకని వేర్వేరు పార్టీల్లో ఉండటం మంచిదని భావిస్తున్నారు. అందుకే జేసీ ప్రభాకర్ రెడ్డి కూడా గతంలో మాదిరిగా జగన్ పై వ్యక్తిగత విమర్శలు చేయకుండా ఉండటానికి ఇదే కారణమని చెబుతున్నారు. అయితే దీనిపై జగన్ ఇంకా క్లారిటీ ఇవ్వలేదని తెలిసింది. జేసీ పవన్ రెడ్డి పట్ల జగన్ కు సానుకూలత ఉన్నప్పటికీ జేసీ కుటుంబాన్ని పార్టీలో చేర్చుకుంటే జిల్లాలోనే కాకుండా సీమ జిల్లాల్లో తప్పుడు సంకేతాలు వెళతాయని ఆలోచిస్తున్నారని తెలిసింది. మొత్తం మీద ట్రయల్స్ అయితే మాత్రం జరుగుతున్నాయని సమాచారం. చివరకు జగన్ జేసీ పవన్ రెడ్డి విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి.

# హస్తినపై మనస్సులో.. అమరావతిలో తనువు

**ఏలూరు, నవంబర్ 25, పెన్ పవర్:**
డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఎమ్మెల్యే పదవి పట్ల సంతృప్తిగా లేరు. ఆయన చూపంతా హస్తినపైనే ఉంది. గత ఎన్నికల సమయంలో రఘురామ కృష్ణరాజు నరసాపురం పార్లమెంటు టిక్కెట్ కోసం చివర వరకూ ప్రయత్నించారు. అయితే అది బీజేపీ కోటాలోకి వెళ్లిపోవడంతో ఆయనకు ఎక్కడో ఒకచోట స్థానం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఉండి శాసనసభ నుంచి టీడీపీ పోటీ చేయించింది. గెలిచిన తర్వాత డిప్యూటీ స్పీకర్ పదవిని అప్పగించింది. కేబినెట్ ర్యాంకు పదవి అయినప్పటికీ ఆయన మనసంతా ఢిల్లీపైనే ఉంది. వచ్చే ఎన్నికల నాటికి తాను పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆయన భావిస్తున్నట్లే కనపడుతుంది. ఆయన తన సన్నిహితుల వద్ద చేస్తున్న వ్యాఖ్యలు కూడా ఇలాగే ఉంటున్నాయి.ఆయన తన సన్నిహితుల వద్ద చేస్తున్న వ్యాఖ్యలు కూడా ఇలాగే ఉంటున్నాయి.అయితే అప్పటికే ఉండి నియోజకవర్గానికి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మంతెన రామరాజు ను ఒప్పించి రఘురామ కృష్ణరాజుకు టీడీపీ నాయకత్వం ఆ సీటును కేటాయించింది. మంతెన రామరాజుకు నామినేటెడ్ పోస్టు



ఇచ్చింది. ఆయనను ఏపీఐఐసీ ఛైర్మన్ గా నియమించింది. అయితే అక్కడ జనసేన లో కూడా కొంత అసంతృప్తి కనపడుతుంది. ఉండి నియోజకవర్గం తమకు కావాలని గత ఎన్నికల్లోనే జనసేన గట్టిగా పోరాడింది. అయితే రఘురామ కృష్ణరాజు కోసమే కాకుండా,టీడీపీ సిట్టింగ్ సీటు కావడంతో జనసేకు ఇవ్వలేదు. ఉండి జనసేన ఇన్ ఛార్జి నాగరాజుకు ఇప్పటి వరకూ ఎలాంటి పదవి దక్కకపోవడంతో ఆయన అసంతృప్తిగా ఉన్నారని సమాచారం. నాగరాజు శెట్టి బలిజ సామాజికవర్గం నేత కావడంతో ఆయన తన అసంతృప్తిని సన్నిహితుల ముందు వెళ్లగక్కుతున్నారట.మరొకవైపు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు మాత్రం వచ్చే ఎన్నికల్లో ఉండి నుంచి పోటీ చేయడానికి పెద్దగా ఇష్టపడటం లేదు. రఘురామ కృష్ణరాజుకు రాష్ట్ర రాజకీయాల కంటే ఢిల్లీలో ఉండటమే ఎక్కువగా ఇష్టపడతారు. ఆయన ఈసారి గట్టిగా తనకు టిక్కెట్ కావాలని పట్టుబడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో నరసాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారని తెలిసింది. ప్రస్తుతం నరసాపురం ఎంపీగా ఉన్న శ్రీనివాసవర్మ కేంద్ర మంత్రిగా కూడా ఉన్నారు. అయితే ఆయనను తప్పించి రఘురామ కృష్ణరాజుకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇస్తారా? అన్నది సందేహమే అయినప్పటికీ ఈసారి టీడీపీ కోటాలో నరసాపురం తనకు కేటాయించాలని రఘురామ కృష్ణరాజు పట్టుబట్టే అవకాశముందంటున్నారు

# ఎక్కడైనా విన్ అవుతామనే నమ్మకాన్ని ఇచ్చాడు.. కోహ్లీ వన్డేలు వదిలేసి టెస్టులు ఆడాలి: RCB మాజీ ప్లేయర్





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ ఫార్మాట్ కు గుడ్ బై చెప్పి ప్రపంచ క్రికెట్ కు ఆశ్చర్యపరిచాడు. సూపర్ ఫామ్, అద్భుతమైన ఫిట్ నెస్ ఉన్న 37 ఏళ్ళ కోహ్లీ మరో మూడు నుంచి నాలుగేళ్లు ఈజీగా టెస్ట్ క్రికెట్ ఆడతారని భావించారు. కానీ కోహ్లీ మాత్రం అందరికీ ఊహించని షాకిస్తూ త్వరగానే టెస్ట్ ఫార్మాట్ కు వీడ్కోలు చెప్పాడు. అంతకముందు టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్.. ప్రస్తుతం వన్డే క్రికెట్ మాత్రమే ఆడుతున్నాడు. కోహ్లీ లేకపోవడంతో టెస్ట్ క్రికెట్ లో మజా తగ్గిపోయింది. ఇండియా టెస్ట్ మ్యాచ్ ఆడుతుంటే ఫ్యాన్స్ ను స్టేడియానికి రప్పించే దమ్ము.. జట్టులో ఎంకరేజ్ మెంట్ చేసే వారు కరువయ్యారు. రాయల్ ఛాలెంజర్స్, బెంగాల్ మాజీ క్రికెటర్ శ్రీవాత్స్ గోస్వామి భారత జట్టుకు విరాట్ కోహ్లీ అవసరం ఉందని తెలిపాడు. కోహ్లీ టెస్ట్ క్రికెట్ లోకి రావాలని సూచించాడు. ప్రస్తుతం సౌతాఫ్రికాతో ఇండియా ఆడుతున్న రెండో టెస్టులో మన జట్టు ఘోరంగా ఆడుతున్నారు. ముఖ్యంగా రెండో టెస్టులో పూర్తిగా చేతులెత్తేశారు. దీంతో ఈ బెంగాల్ మాజీ క్రికెటర్ కోహ్లీని భారత టెస్ట్ జట్టులోకి రావాలని కోరాడు. బదులుగా వన్డే క్రికెట్ ను వదిలేయాలని తన అభిప్రాయాన్ని తెలిపాడు. శ్రీవాత్స్ గోస్వామి మాట్లాడుతూ.."కోహ్లీ వన్డే క్రికెట్ ను విడిచి పెట్టాలి. టెస్ట్ క్రికెట్ ఆడడం కొనసాగించాలి. సాధ్యమైనంత ఎక్కువ కాలం దీర్ఘ కాలిక ఫార్మాట్ లో కొనసాగాలి. టెస్ట్ క్రికెట్ అతడిని మిస్ అవుతోంది. విరాట్ జట్టులోకి వస్తే ప్లేయర్ గానే కాదు జట్టులో ఉత్సాహాన్ని నింపగలడు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా మ్యాచ్ గెలవగలమని నిరూపించాడు. క్రికెట్ పై అతనికి ఉన్న ఇష్టం, కసి ఇండియాకు మరిన్ని విజయాలు అందిస్తాయి". అని శ్రీవాత్స్ గోస్వామి చెప్పుకొచ్చాడు. 2011లో వెస్టిండీస్ టూర్ లో ఇండియా 269వ టెస్టు ప్లేయర్గా ఈ ఫార్మాట్లోఅరంగేట్రం చేసిన విరాట్ 14 ఏండ్ల కెరీర్లో పరుగుల

మోత మోగించడంతో పాటు తిరుగులేని నాయకుడిగా ఎదిగాడు. కెప్టెన్గా టీమిండియాను జట్టును టెస్టు ర్యాంకింగ్లో నంబర్ వన్ స్థానానికి చేర్చాడు. 2018-%-%19లో ఆస్ట్రేలియాలో చారిత్రాత్మక సిరీస్ విజయాన్ని సాధించాడు. అతని నాయకత్వంలో ఇండియా 68 టెస్టుల్లో 40 విజయాలు సాధించింది. 42 నెలల పాటు ఇండియాను టెస్టుల్లో టాప్ ర్యాంకర్గా నిలిపాడు. దాంతో టెస్టులో మోస్ట్ సక్సెస్ఫుల్ ఇండియా కెప్టెన్గా మారాడు.

ఓవరాల్గా గ్రేమ్ స్మిత్, రికీ పాంటింగ్, స్టీవ్ వా తర్వాత నాలుగో అత్యంత విజయవంతమైన టెస్టు కెప్టెన్గా నిలిచాడు. ఇండియా కెప్టెన్గా అత్యధికంగా 20 సెంచరీలు కొట్టి మరో రికార్డు సృష్టించాడు. తన నాయకత్వంలో స్వదేశంలో ఆడిన 11 సిరీస్ల్లో 11 గెలవడం విశేషం. అయితే, గత నాలుగేండ్ల నుంచి తను క్రమంగా ఫామ్ కోల్పోయాడు. సౌతాఫ్రికాలో సిరీస్ ఓటమి తర్వాత కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. 36 ఏండ్ల కోహ్లీ ఇండియా తరఫున 123 టెస్టులు ఆడి 9230 రన్స్ చేశాడు. ఇందులో 30 సెంచరీలు, 31 ఫిఫ్టీలు ఉన్నాయి. 'టెస్ట్ క్రికెట్లో తొలిసారి బ్యాగీ బ్లూ (ఇండియా క్యాప్) పెట్టుకొని14 ఏండ్లు గడిచాయి.

# సౌతాఫ్రికాతో రెండో టెస్ట్.. అత్యంత చెత్త రికార్డుకు చేరువలో టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** గౌహతి వేదికగా సౌతాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా ఓటమి ఓటమి అంచుల్లో నిలిచింది. 549 పరుల భారీ ఛేజింగ్ లో నాలుగో రోజు అట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్ లో 2 వికెట్ల నష్టానికి 27 పరుగులు చేసింది. క్రీజ్ లో సాయి సుదర్శన్ (2), కుల్దీప్ యాదవ్ (4) ఉన్నారు. టీమిండియా గెలవాలంటే చివరి రోజు 522 పరుగులు చేయాలి. మరో వైపు ఇంగ్లాండ్ విజయానికి 8 వికెట్లు అవసరం. ఈ టెస్టులో టీమిండియా తమ టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యంత చెత్త రికార్డుకు చేరువలో ఉంది. ఆ రికార్డ్ ఏంటో ఇప్పుడు చూద్దాం.

టెస్ట్ క్రికెట్ లో భారత జట్టు అతి పెద్ద ఓటమికి దగ్గరలో ఉన్నట్టు అనిపిస్తుంది. టెస్ట్ క్రికెట్ లో టీమిండియా అతి పెద్ద ఓటమి 342 పరుగులతో ఓడిపోవడం. 2004లో నాగ్పూర్లో ఆస్ట్రేలియా విధించిన 543 పరుగుల లక్ష్యాన్ని ఛేజ్ చేస్తున్నపుడు ఇండియా 200 పరుగులకే ఆలౌటైంది. దీంతో 342 పరుగుల భారీ తేడాతో ఓడిపోయింది. గౌహతి టెస్టులో ఐదో రోజు ఆట మాత్రమే మిగిలి ఉంది. సౌతాఫ్రికా 549 పరుగుల టార్గెట్ సెట్ చేసింది. ప్రస్తుతం ఇండియా 2 వికెట్ల నష్టానికి 27 పరుగులు చేసింది. చివరి రోజు ఇండియా 205 పరుగులకు ఆలౌట్ అయితే టెస్ట్ క్రికెట్ చరిత్రలో అతి పెద్ద ఓటమిని మూట కట్టుకుంటుంది. ఈ సిరీస్ లో ఇండియా బ్యాటింగ్ లో తీవ్రంగా నిరాశపరిచింది. ఒక్క ఇన్నింగ్స్ లో కూడా కనీసం 220 పరుగులను దాటలేదు. మరి సఫారీ బౌలర్లను తట్టుకొని చిత్తుగా ఓడకుండా మ్యాచ్ ను డ్రా చేసుకుంటారా లేకపోతే చేతులెత్తేస్తారో చూడాలి.

**టెస్ట్ క్రికెట్లో పరుగుల పరంగా భారత్కు అతిపెద్ద ఓటములు**

**2004లో ఆస్ట్రేలియాపై 342 పరుగులు**

2006లో పాకిస్థాన్పై 341 పరుగులు

2007లో ఆస్ట్రేలియాపై 337 పరుగులు


2017లో ఆస్ట్రేలియాపై 333 పరుగులు

1996లో దక్షిణాఫ్రికాపై 329 పరుగులు

549 పరుగుల భారీ టార్గెట్ తో బరిలోకి దిగిన టీమిండియాకు మంచి ఆరంభం దక్కలేదు. ఓపెనర్లు జైశ్వాల్, రాహుల్ తమ పేలవ ఫామ్ కొనసాగించారు. ఆరంభంలో జైశ్వాల్ ఫోర్, సిక్సర్ కొట్టి ఇన్నింగ్స్ ను ధాటిగా ఆరంభించినా జాన్సెన్ బ్రేక్ లు వేశాడు. ఒక సూపర్ డెలివరీతో 13 పరుగుల వద్ద జైశ్వాల్ ను ఔట్ చేశాడు. ఆ కాసేపటికే స్పిన్నర్ హార్మర్..భారత జట్టుకు కోలుకోలేని షాక్ ఇచ్చాడు. అద్భుతమైన డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేశాడు. సాయి సుదర్శన్, కుల్దీప్ మరో వికెట్ పడకుండా నాలుగో రోజును ముగించారు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 489 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత ఇండియా 201 పరుగులకే కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్ లో సౌతాఫ్రికా ఐదు వికెట్ల నష్టానికి 260 పరుగులకు డిక్లేర్ చేసింది.

# రెండేళ్ల తర్వాత రాహుల్కు టీమిండియా పగ్గాలు.. కేఎల్ కెప్టెన్సీ రికార్డ్ ఎలా ఉందంటే..?

**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికాతో జరగబోయే వన్డే సిరీస్ కు వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ను టీమిండియా కెప్టెన్ గా ప్రకటించిన సంగతి తెలిసిందే. నవంబర్ 30 నుంచి జరగబోయే వన్డే సిరీస్ కు రెగ్యులర్ కెప్టెన్ శుభమాన్ గిల్.. వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ గాయాల కారణంగా దూరమయ్యారు. దీంతో అందుబాటులో ఉన్న సీనియర్ ప్లేయర్ రాహుల్ కు సారధ్య బాధ్యతలు అప్పజెప్పారు. రాహుల్ భారత జట్టును ఎలా నడిపిస్తాడో ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. గతంలో భారత వన్డే జట్టును ఈ సీనియర్ ప్లేయర్ విజయవంతంగా లీడ్ చేశాడు. భారత జట్టు






కెప్టెన్ గా రాహుల్ కు వన్డేల్లో అద్భుత రికార్డ్ ఉంది. కేఎల్ వన్డే రికార్డ్ ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం..

రాహుల్ కెప్టెన్గా తొలి వన్డే సిరీస్ చేదు జ్ఞాపకంగా మిగిలింది. 2022లో సౌతాఫ్రికాతో మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ ను ఇండియా 0-3 తేడాతో కోల్పోయింది. అయితే ఆ తర్వాత 50 ఓవర్ల ఫార్మాట్ లో రాహుల్ కెప్టెన్సీ చేసిన 9 మ్యాచ్ ల్లో భారత జట్టు ఏకంగా 8 మ్యాచ్ ల్లో విజయం సాధించింది. ఓవరాల్ గా కేఎల్ 12 వన్డేల్లో ఇండియాకు కెప్టెన్సీ చేశాడు. వీటిలో ఇండియా 8 మ్యాచ్ ల్లో గెలిచి 4 మ్యాచ్ ల్లో ఓడిపోయింది. రాహుల్ విజయాలు శాతం 66.66 గా ఉంది. చివరిసారిగా కేఎల్ డిసెంబర్ 2023లో సౌతాఫ్రికా టూర్ లో కెప్టెన్సీ చేశాడు. సఫారీలపై మూడు వన్డేల సిరీస్ ను ఇండియా 2-1 తేడాతో గెలుచుకోవడం విశేషం.

కెప్టెన్ గా ఆడినప్పుడు రాహుల్ బ్యాటింగ్ లో కూడా రాణించాడు. బ్యాటర్ గా 10 ఇన్నింగ్స్లలో 302 పరుగులు చేశాడు. యావరేజ్ 33.55 ఉంది. వీటిలో నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టీ20లలో రాహుల్ ఒకే ఒక్క మ్యాచ్లో ఇండియాకు కెప్టెన్సీ చేయగా ఈ మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్ పై టీమిండియా విజయం సాధించింది. టెస్టుల్లో కూడా రాహుల్ రికార్డ్ అద్భుతంగా ఉంది. మూడు మ్యాచ్ ల్లో రెండు విజయాలు సాధించిన ఇండియా ఒక మ్యాచ్ లో ఓడిపోయింది. ఐపీఎల్ విషయానికి వస్తే కెప్టెన్ గా 64 మ్యాచ్లలో 31 మ్యాచ్ ల్లో విజయం సాధించి మరో 31 మ్యాచ్ ల్లో ఓడిపోయింది. ఫార్మాట్ ఏదైనా సరే రాహుల్ విజయాల శాతం 50 కంటే తక్కువగా లేకపోవడం విశేషం.

# చిరు ఊచకోత: ఓదెల VS వంగా!

ఆకాన్షా రంజన్ కపూర్ ఎలక్ట్రిక్ బ్లూలో దేశీ దివా గ్లామ్ను ప్రసరిస్తుంది





మెగాస్టార్ చిరంజీవి, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా.. ఈ రెండు పేర్లు పక్కపక్కన కనిపిస్తేనే సోషల్ మీడియాలో వైబ్స్ వేరేలా ఉంటాయి. రీసెంట్ గా ప్రభాస్ 'స్పిరిట్' ఓపెనింగ్ ఈవెంట్ లో వీరిద్దరూ కలిసిన తీరు, చిరుని చూసి సందీప్ మురిసిపోయిన విధానం చూశాక మెగా ఫ్యాన్స్ లో కొత్త ఆశలు మొదలయ్యాయి. అయితే, ఈ క్రేజీ కాంబినేషన్ సెట్ అవ్వడానికి ముందే ఇండస్ట్రీలో కొన్ని ఇంట్రెస్టింగ్ చర్చలు జరుగుతున్నాయి.నిజానికి చిరంజీవిని సరికొత్తగా, వైల్డ్ గా చూపించే బాధ్యతను ఇప్పటికే మరో ఫ్యాన్ బాయ్ శ్రీకాంత్ ఓదెల తీసుకున్నాడు. గత ఏడాది ప్రకటించిన ఈ ప్రాజెక్ట్, నాని 'ప్యారడైజ్' సినిమా పూర్తయ్యాక సెట్స్ మీదకు వెళ్లే ఛాన్స్ ఉంది. 'దసరా'తో తన టేకింగ్ ఏంటో చూపించిన ఓదెల, మెగాస్టార్ లోని వైల్డ్ యాంగిల్ ను పీక్స్ లో చూపించడానికి స్క్రిప్ట్ రెడీ చేస్తున్నాడు. అంటే, సందీప్ వంగా కంటే ముందే మెగా మాస్ విశ్వరూపాన్ని ఓదెల చూపించబోతున్నాడన్నమాట.మరి సందీప్ వంగా వంతు వస్తే పరిస్థితి ఏంటి? అనేదే ఇప్పుడు అసలు పాయింట్. తన ఫేవరెట్ హీరో దొరికితే ఏ డైరెక్టర్ అయినా అంత ఈజీగా వదలడు. సందీప్ కి మెగాస్టార్ ని డైరెక్ట్ చేయాలనే కోరిక బలంగా ఉంది. చిరు కూడా కంటెంట్ బాగుంటే, ట్రెండ్ కి తగ్గట్టు మారడానికి ఎప్పుడూ నో చెప్పరు. కానీ, ఇక్కడే ఒక చిన్న 'టెక్నికల్ ప్రాబ్లం' ఉంది.సందీప్ మార్క్ సినిమా అంటేనే 'ఎక్స్ట్రీమ్ బోల్డ్ రొమాన్స్' 'హద్దులు లేని ఊచకోత'. చిరంజీవికి ఫ్యామిలీ ఆడియన్స్ లో ఉన్న క్లీన్ ఇమేజ్ కు, సందీప్ రాసే రా అండ్ రస్టిక్ బోల్డ్ సీన్స్ సెట్ అవుతాయా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. 'యానిమల్' రేంజ్ వైలెన్స్ ను మెగా ఫ్యాన్స్ ఎంజాయ్ చేస్తారు కానీ, అందులో ఉండే బోల్డ్ డ్రామా చిరుకి ఎంతవరకు సూట్ అవుతుందనే సందేహం అందరిలోనూ ఉంది.

ఏది ఏమైనా, శ్రీకాంత్ ఓదెల సినిమా ఒక టీజర్ మాత్రమే అనుకుంటే, భవిష్యత్తులో సందీప్ వంగాతో సినిమా కుదిరితే అది 'సినిమాటిక్ బ్లాస్ట్' లా ఉంటుందని ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు. ఆ కాంబో గనుక సెట్ అయితే, బాక్సాఫీస్ దగ్గర రికార్డుల వేట కాదు, సాక్షాత్తూ 'ఊచకోత' జరుగుతుందనడంలో సందేహం లేదు. ప్రస్తుతం బంతి చిరు కోర్టులో ఉంది.. ఇక వంగా మార్క్ వైల్డ్ రైడ్ కి బాస్ సిద్ధమేనా అనేది చూడాలి.



ఆకాంక్ష శర్మ ఎమరాల్డ్ గ్రీన్ కో-ఆర్డ్ సెట్లో బోల్డ్ మరియు గ్లామరస్గా ఉంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com